సాక్షి 24|7

గుంటూరు

ఆదివారం 27-8-2017

రైలుపేట ఇసుకవారివీధిలో గణేశ్ మందిరంలో నిర్వహించిన గణనాథుని ఉత్సవాల్లో మునులు, దేవతల అలంకారాల్లో చిన్నారులు



జైజై గణేశా

మునులు, దేవతలు.. దిగివచ్చి గణేశుని చవితి ఉత్సవాల్లో పాల్గొన్నారా.. అనిపించేలా గణనాథుని చవితి ఉత్సవాలను గుంటూరులో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మునులు, దేవతల అలంకారాలతో పాల్గొని అలరించారు. రైలుపేట ఇసుకవారివీధిలోని గణేశ్ మందిరంలో శుక్రవారం నిర్వహించిన లక్ష్మీ గణపతి కల్యాణ మహోత్సవంలో ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. – పాతగుంటూరు

20లో

ఉప రాష్ట్రపతికి అపూర్వ స్వాగతం



వెంకయ్యనాయుడును సన్మానిస్తున్న ఆలపాటి వెంకట్రామయ్య కుటుంబసభ్యులు

ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కృష్ణా, గుంటూరు జిల్లాలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఘనస్వాగతం లభించింది. తెనాలిలో ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. వెంకట్రామయ్య సేవలను కొనియాడారు.

8లో



నృత్య యజ్ఞం

125 కీర్తనలకు
350 మంది చిన్నారులు నృత్యాలు

19లో



తండ్రీకూతుళ్ల ఆత్మహత్య

కుమార్తెకు విషమిచ్చి, తండ్రి బలవన్మరణం

2లో

తండ్రీకూతురి ఆత్మహత్య

- కుమార్తెకు విషమిచ్చి తానూ తాగిన తండ్రి
- కృష్ణానది ఒడ్డున మృతదేహాల గుర్తింపు
- మోర్జంపాడులో విషాదఛాయలు

దాచేపల్లి(గురజాల): వ్యవసాయాన్ని నమ్మిన ఓ రైతు నష్టాల పాలవడంతో కన్న కూతురికి విషమిచ్చి తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాను లేని ఈ లోకంలో కూతురు కష్టాలు పడుతుందని తలంచి ఆమెనూ తీసుకెళ్లాడు. ఈ విషాదకర సంఘటన దాచేపల్లి మండలం పొందుగలలో శుక్రవారం చోటుచేసుకుంది. తండ్రి, కుమార్తెలు విగతజీవులుగా పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతులు మాచవరం మండలం మోర్జంపాడుకు చెందిన భవనం నాగిరెడ్డి(40), అతని కుమార్తె దుర్గా శ్రావణి(6)గా పోలీసులు గుర్తించారు. సంఘటన వివరాలను స్థానికులు, పోలీసులు, కుటుంబ సభ్యులు వెల్లడించారు. భవనం నాగిరెడ్డి, పద్మావతిలకు 16 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి కుమారుడు విజయ్‌రాజశేఖర్ రెడ్డి(8), కుమార్తె దుర్గా శ్రావణి(6) సంతానం. విజయరాజశేఖర్ రెడ్డి పిడుగురాళ్లలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో మూడో తరగతి, దుర్గాశ్రావణి గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నారు. నాగిరెడ్డి సొంత ఊరైన మాచర్ల మండలం కంభంపాడులో కౌలుకు పొలం తీసుకుని వ్యవసాయం చేసి నష్టాలపాలయ్యాడు. దీంతో పదేళ్ల క్రితం మోర్జంపాడు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఈ ఏడాది 9 ఎకరాల్లో పత్తి, మరో 4 ఎకరాల్లో మిరప పంటను సాగు చేసేందుకు పొలం సిద్ధం చేశాడు. ఈ క్రమంలో కుటుంబంలో తలెత్తిన వివాదాల కారణంగా నాగిరెడ్డి తన కుమార్తెకు విషమిచ్చి తాను కూ బలవన్మరణానికి పాల్పడ్డాడు.


నాగిరెడ్డి, దుర్గాశ్రావణి మృతదేహాలు

కూతురంటే ప్రాణం

నాగిరెడ్డికి కుమారుడు, కుమార్తె ఉన్నప్పటికీ కుమార్తె దుర్గాశ్రావణి అంటే అమితమైన ప్రాణం. నాగిరెడ్డి ఎక్కడికి వెళ్లినా కుమార్తెను వెంట బెట్టుకుని వెళ్తుంటాడు. ఈ క్రమంలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలో ఉన్న నాగిరెడ్డి తన వెంట కుమార్తెను కూడా తీసుకెళ్లాలని భావించాడు. ఈ నెల 23వ తేదీన పాఠశాలలో ఉన్న కుమార్తె దుర్గా శ్రావణి వద్దకు వెళ్లి అంకుల్ వద్దకు వెళమని చెప్పి పొందుగలకు తీసుకొచ్చాడు. తన వెంట కూల్‌డ్రింక్స్‌తోపాటుగా విషం కూడా తీసుకుని పొందుగల సమీపంలోని కృష్ణానది ఒడ్డుకు చేరుకున్నాడు. ఓ ముళ్లపొదల్లో కుర్చొని కూల్‌డ్రింక్స్‌లో విషం కలిపి కుమార్తెకు ఇచ్చి తాను కూడా తాగాడు. ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి గుండెపై కుమార్తె దుర్గాశ్రావణి పడి ఉంది. మృతదేహాల పక్కన కూల్‌డ్రింక్స్ బాటిల్స్ ఉన్నాయి. దుర్వాసన వస్తుండడంతో గొర్రెల కాపరులు ముళ్లపొదల్లో ఉన్న మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. గురజాల సీఐ ఆళహరి శ్రీనివాస్, ఎస్సై కట్టా ఆనంద్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. తండ్రి, కుమార్తెలు మృతి చెందారనే విషయం ఫేస్‌బుక్, వాట్సప్‌ల ద్వారా ప్రచారం కావటంతో మృతదేహాలను నాగిరెడ్డి బంధువులు గుర్తించారు. మృతులు తన భర్త, కుమార్తె అని నాగిరెడ్డి భార్య పద్మావతి ధ్రువీకరించారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం పద్మావతి ఫిర్యాదు చేశారు. భర్త మానసిక పరిస్థితి బాగుండకపోవటం వలన కుమార్తెతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడని పద్మావతి ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు గురజాల ప్రభుత్వ వైద్యశాలలో తండ్రి, కుమార్తె మృతదేహాలు పోస్ట్‌మార్టం నిర్వహించిన తరువాత కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించారు. ఈ ఘటనతో మోర్జంపాడులో విషాద ఛాయలు అలుముకున్నాయి.

నవరత్నాలను ఇంటింటికీ తీసుకెళ్లండి

- బూత్‌స్థాయి కమిటీల కన్వీనర్లు, సభ్యులకు వైఎస్సార్ సీపీ నాయకుల సూచన
- అందరికీ అండగా ఉంటానన్న రావి వెంకటరమణ

పొన్నూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు పని చేయాలని గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు లేళ్ల అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ వెంకట సీతారామ ఫంక్షన్ హాలులో శనివారం పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ అధ్యక్షతన నవరత్నాలు సభ నిర్వహించారు.


మాట్లాడుతున్న లేళ్ల అప్పిరెడ్డి, వేదికపై పార్టీ సమన్వయకర్తలు రావి వెంకటరమణ, బొల్లా బ్రహ్మనాయుడు, నాయకులు శ్రీకృష్ణదేవరాయలు

ముఖ్యఅతిథిగా హాజరైన లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలు ఒక్కటి అమలు కాలేదన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. వైఎస్సార్ సీపీ వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు తమ పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు.

కేసులకు భయపడొద్దు: రావి వెంకట రమణ



ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ స్పష్టం చేశారు. నవరత్నాల గురించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైందని పేర్కొన్నారు. నియోజక ఎమ్మెల్యే దోచుకున్నారని ఆరోపించారు. సంగం డెయిరీని ప్రైవేటు కంపెనీలా మార్చివేశారని విమర్శించారు. పొన్నూరులో పాలిటెక్నిక్ కళాశాలను వెనిగండ్లకు మార్చడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. అక్కడ గ్రామస్తులు నిర్మించుకున్న కల్యాణ మండపాన్ని అధికారం అడ్డం పెట్టుకొని మాయించివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వదిలిపెట్టే ప్రశ్నే లేదని రావి స్పష్టం చేశారు. పార్టీ శ్రేణుల గౌరవాన్ని పెంచడంతోపాటు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. గడప గడపకు వైఎస్సార్ సీపీ మాదిరిగానే నవరత్నాలపై ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులకు సూచించారు. అనంతరం ఆయనను ఆర్యవైశ్య ప్రముఖులు నాగసూరి ప్రతాప్ ఆధ్వర్యంలో సత్కరించారు. సదస్సులో గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త లావు శ్రీకృష్ణ దేవరాయులు, డైమండ్ బాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు సాయిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కిలారు వెంకట రోశయ్య, మండపాటి శేషగిరి రావు, పెదకాకాని సర్పంచ ఆళ్ల వీరరాఘవమ్మ, సర్పంచ్‌లు తులసీబాయి, ఖాశింబీ, నాగేశ్వర రావు, నాయకులు ఉయ్యూరు సతీష్ రెడ్డి, డాక్టర్ ఎన్.రూత్‌రాణి, డాక్టర్ ఎన్.రవీంద్ర నాథ్ ఠాగూర్, బొనిగల వేణు ప్రసాద్, ఆకుల వెంకటేశ్వర రావు, షేక్ షఫాయతుల్లా, షేక్ వహెదుల్లా, బోయిన శివనాగరాజు, నాగసూరి ప్రతాప్, డక్కుమళ్ల రవి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల వినతి

తమ సమస్య పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరంగా కృషి చేయాలని అగ్రిగోల్డ్ బాధితులు కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.


కార్యక్రమానికి హాజరైన బూత్ కమిటీ సభ్యులు

మళ్లీ ఖరీఫ్ హారీ



సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న పొలాలు

- మరో నెలలో ముగియనున్న సీజన్
- రెండేళ్లగా మాగాణి పంటలకు దూరమైన రైతులు
- సాగర్‌కు ఇప్పటి వరకు రాని సాగునీరు
- రబీపైనే అన్నదాతల ఆశలు

నరసరావుపేట : ఖరీఫ్ సీజన్ రైతులకు మూడో ఏడాది మొండిచేయి చూపించింది. సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు గడిచినా వర్షాభావంతో మాగాణి పొలాలకు చుక్క సాగునీరు అందలేదు. దీంతో నాగార్జునసాగర్ డ్యామ్ కుడికాలువ పరిధిలోని సుమారు 11.74 లక్షల ఎకరాలు మాగాణి సాగుకు దూరమైంది. అనధికారికంగా సాగులో ఉన్న మరో లక్ష ఎకరాల మాగాణి భూముల రైతుల పరిస్థితి ఇంతే. దీంతో 25లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని రాష్ట్రం కోల్పోయింది. తద్వారా ఏడాదికి సుమారు రూ.3 వేల కోట్లు ఆహార ధాన్యాల ఉత్పత్తిని కోల్పోయింది. మరో నెలరోజుల్లో ప్రవేశించనున్న రబీ సీజన్‌పై రైతన్నలు ఆశలు పెట్టుకుందామన్నా నాగార్జునసాగర్ డ్యామ్ పరిస్థితి గమనిస్తే ఇప్పుడల్లా రైతులకు సాగునీరు అందే పరిస్థితి కన్పించటంలేదు. దీంతో మాగాణి సేద్యానికే అలవాటుపడిన సాగర్ ఆయకట్టు రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

వెంటాడుతున్న కరువు..

సాగర్ ఆయకట్టు రైతులను కరువు వెంటాడుతుంది. నాగార్జునసాగర్ నీటితో పూర్తిగా నిండక ఇది మూడో ఏడాది. 2013–14లో ఖరీఫ్‌లో 2.7లక్షల ఎకరాల మాగాణి భూముల్లో మాత్రమే రైతులు సాగుచేయగా, 4.19లక్షల మెట్ట సాగు చేశారు. రబీ సీజన్‌లో కేవలం 76వేల ఎకరాల్లో మాగాణి, 68వేల ఎకరాల మెట్ట పంటలు వేశారు. అలాగే 2014–15లో ఖరీఫ్‌లో 2.64 లక్షల ఎకరాల మాగాణి, 4.29 లక్షల మెట్టభూముల్లో పంటలు మాత్రమే సాగయ్యాయి. రబీ సీజన్‌లో రైతులు సాగునీరు అందక తమ భూములను వ్యవసాయానికి దూరం చేశారు. 2015–16, 2016–17లలో ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందక పోవటంతో రైతులు పంటలను విడిచిపెట్టారు. గతేడాది ఆరుతడి పంటల కోసం సాగునీరు ఇచ్చినా మాగాణి ఎక్కడా సేద్యం కాలేదు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇప్పటివరకు సాగర్ నుంచి కాలువలకు మంచినీటి అసరాలకు తప్పితే సాగు కోసం చుక్క నీరు విడుదల చేయలేదు. ప్రస్తుతం సాగర్‌లో ప్రస్తుతం 500.10 అడుగుల నీరు ఉండగా అది 115 టీఎంసీలకు సమానం. శ్రీశైలం



నాగార్జునసాగర్ డ్యామ్

జలాశయంలో 21.45టీఎంసీలకు సమానమైన ప్రస్తుతం 782.20 అడుగుల మేర నీరు ఉంది. శ్రీశైలం డ్యామ్ మరో 100 అడుగుల మేర నిండితే సాగర్‌కు నీరు వదలుతారని ఎన్ఎస్పీ అధికారులు తెలియజేస్తున్నారు.

560 అడుగులకు చేరితేనే..

సాగర్‌లో 560అడుగుల మేర నీరు చేరితేకాని కచ్చితంగా ఆయకట్టుకు నీరు వదిలే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అంతకు లోపు ఉంటే కృష్ణా వాటర్ బోర్డు, తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పుకుంటేకాని సాగునీరు విడుదల చేయాతికాదు. ఒక టీఎంసీ నీటితో 50వేల ఎకరాల మాగాణి పంటలను పండించుకోవచ్చని ఎన్ఎస్పీ అధికారులు చెబుతున్నారు. ఒక సీజన్‌లో 12లక్షల ఎకరాలకు సాగులోకి రావాలంటే 30 టీఎంసీల నీరు అవసరమౌతుంది. ఇప్పటికే ధాన్యంను పండించి తాను తింటూ పదిమంది పెట్టే రైతులు తామే కొనుక్కునే పరిస్థితికి చేరుకున్నారు. ఈ ఏడాది రబీ సీజన్‌కు కూడా సాగునీరు విడుదలచేయకపోతే రైతుల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇది ముందుగానే ఊహించిన వ్యవసాయాధికారులు మాత్రం రైతులు అపరాలవైపు మళ్లాలంటూ ప్రచారం చేస్తున్నారు. అయితే రైతులు మాగాణి సేద్యంపై మమకారం చంపుకోలేక సాగర్ నీటికోసం ఎదురుచూస్తూ కాలం వెళ్లబుచ్చే పంటలను వేస్తున్నారు. సాగర్ కుటికాలువ ఆయకట్టు రైతు పరిస్థితి దీనావస్థకు చేరింది.

రేపు జిల్లా స్పోర్ట్స్ మీట్

గుంటూరు స్పోర్ట్స్ : స్కూల్ గేమ్స్ అండ్ యాక్టివిటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఈ నెల 28, 29 తేదీలలో తొలి గుంటూరు జిల్లా స్పోర్ట్స్ మీట్–2017 నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ హనుమంత అజయ్ తెలిపారు. శనివారం సంగడిగుంట ఎల్ ఆర్ కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కేటింగ్, టెన్నిస్, అథ్లెటిక్స్ క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని చెప్పారు. 28న ఉదయం 10 గంటలకు స్పోర్ట్స్ మీట్ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. 29న ముగింపు, బహుమతి ప్రదానోత్సవా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9515197355, 8885585572, నంబర్లకు సంప్రదించాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉత్సాహం ఉంటే విజయం తథ్యం



పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు

గుంటూరు రూరల్ : నల్లపాడు గ్రామంలోని లయోలా పాఠశాలలో శనివారం 26వ ఆంధ్రా, తెలంగాణ రీజియన్ పరిధిలోని జూనియర్ ఐసీఎస్ఈ, సీనియర్ ఎస్‌సీ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయోలా విద్యాసంస్థల సుపీరియర్ రెవరెండ్ ఫాదర్ ఆరోగ్యస్వామి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులలో ఉత్సుకత ఉంటే విజయం తథ్యమని, నిరుత్సాహం చెందకుండా తపనతో సాగితే ప్రతి క్రీడాకారునికి జగత్తులో ఒక ప్రత్యేక స్థానం పొందవచ్చన్నారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమణరావు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడలే ముఖ్యంకాదని క్రమశిక్షణ, నిబద్ధత, త్యాగ పూరిత మనస్తత్వం కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ పాదర్ యు అంథోని మాట్లాడుతూ ఐసీఎస్ఈ, ఐఎస్ఈ రాష్ట్ర స్థాయి క్రీడలు తమ పాఠశాలలో జరగటం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్రా రీజియన్‌ల పరిధిలో మొత్తం 30 జట్లు, 360మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటున్నారన్నారు. నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీల్లో ఫైనల్‌కు ఎంపికైన జట్లకు 27న ఆదివారం పోటీలు జరుగుతాయన్నారు. అర్జున అవార్డు గ్రహీత సింగారావు, వైస్ ప్రిన్సిపల్ రెవరెండ్ పాదర్ ఆండ్రూస్, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు టేబుల్ టెన్నిస్ జిల్లా జట్టు ఎంపిక

గుంటూరు స్పోర్ట్స్ : జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియం నందు టేబుల్ టెన్నిస్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి.గురుదత్ శనివారం వెల్లడించారు. ఎంపికలు పురుషుల, మహిళల, బాలికల, బాలుర విభాగాలలో జరుగుతాయన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 7గంటలకు వయసు ధ్రువీకరణ పత్రంతో స్టేడియం నందు హాజరుకావలెనన్నారు. ఎంపికైన జిల్లా జట్టు సెప్టెంబర్ 21 నుంచి 24వ తేదీ వరకు అనంతపురంలో జరగనున్న రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్‌లో పాల్గొంటాయని వెల్లడించారు.

సంపూర్ణ క్రీడా శిక్షణ అభినందనీయం

– డాక్టర్ ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు



చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, అబ్జర్వర్ గుణశేఖర్

మద్దిరాల (చిలకలూరిపేట రూరల్): జవహర్ నవోదయ విద్యాలయంలో సంపూర్ణ క్రీడా శిక్షణ అందించి దేశవ్యాప్తంగా పోటీలు నిర్వహించటం అభినందనీయమని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు చెప్పారు. మద్దిరాల గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణలో హైదరాబాద్ ప్రాంతీయ స్థాయి 28వ రీజియన్ కబడ్డీ పోటీలను శనివారం ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీజియన్ పరిధిలోని శ్రీకాకుళం, కరీంనగర్, కర్ణాటక రాష్ట్రంలోని మాండ్యా, షిమోగా, బీజాపూర్ ప్రాంతాలకు చెందిన 337 మంది విద్యార్థులు పాల్గొనటం అభినందనీయమన్నారు. ప్రాంతీయ కబడ్డీ పోటీల పరిశీలకులు, తూర్పుగోదావరి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ గుణశేఖర్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో గ్రామీణ క్రీడగా ప్రారంభమైన కబడ్డీ నేడు జాతీయ స్థాయిలో ప్రజాదరణ పొందిందన్నారు. ప్రిన్సిపల్ ఎన్వీడీ విజయకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యాలను పూర్తి స్థాయిలో అందించటంతో మద్దిరాలలో పోటీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. డిప్యూటీ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య, బ్రహ్మానందరెడ్డి, ఎం.లక్ష్మణరావు, కె.సైనా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలైన జట్లు..

తొలిరోజున అండర్–19 విభాగంలో బీజాపూర్ జట్టుపై మాండ్యా జట్టు విజయం సాధించింది. షిమోగా జట్టుపై కర్నూలు జట్టు విజేతగా నిలచింది. అండర్–17 బాలుర విభాగంలో షిమోగా జట్టుపై బీజాపూర్ టీం గెలుపొందింది. అండర్–14 బాలుర విభాగంలో శ్రీకాకుళం జట్టుపై మాండ్యా జట్టు, భీజాపూర్ జట్టుపై మాండ్యా జట్టు విజేతలుగా నిలచాయి.

నేటి కార్యక్రమాలు

జవహర్ నవోదయ విద్యాలయంలో రీజనల్ స్థాయిలో ఎగ్జిబిషన్ పోటీలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్వీడీ విజయకుమారి చెప్పారు. ఈ పోటీలకు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన 600 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.



ఈరోజు

ఆధ్యాత్మికం

పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలులో ఉన్న శ్రీబగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవాలయం, ఖాజీపాలెంలోని కాశీవిశ్వనాథ స్వామి దేవాలయం, చందోలు శ్రీలింగోద్భవ క్షేత్రాల్లో స్వామివారికి ప్రత్యేక అలంకారం చేసి ఆదివారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయి.


కరెంటు బిల్లులు

మండలంలోని చందోలు శివారు నదిముల్లాయపాలెం,చోడిపాలెం గ్రామాల్లో ఆదివారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చందోలు శివారు నదిముల్లాయపాలెం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చోడిపాలెం గ్రామాల్లో కరెంటు బిల్లులు చెల్లించవచ్చని సూచించారు.

అల్లూరులో నేడు ఉచిత నేత్ర వైద్యశిబిరం

అల్లూరు(పిట్టలవానిపాలెం): మండలంలోని అల్లూరులో ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బడుగు రాకేష్ బాబు తెలిపారు. అల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ విజన్ కేర్ సెంటర్ అధినేత డాక్టర్ పి భాస్కర్‌రావు వైద్య బృందంతో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈశిబిరంలో అన్ని రకాల కంటి సమస్యలకు ఆధునిక పరికరాలతో ఉచితంగా పరీక్షించి మందులు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల	
నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
అర్జున్‌రెడ్డి	అన్నపూర్ణ
ఆనందో బ్రహ్మ	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస
ఖాజీపాలెంలో..	
నేనే రాజు నేనే మంత్రి	విజయలక్ష్మి
కర్లపాలెంలో..	
వివేకం	తిరుమల వెంకటేశ్వర
పిట్టవానిపాలెంలో...	
జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

మదర్ థెరిస్సా సేవలు స్ఫూర్తిదాయకం



మదర్‌థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏవీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు



హాస్టల్ విద్యార్థులకు పేస్ట్‌లు, సబ్బులు అందజేస్తున్న ఏఎంసీ డైరక్టర్ రంగారావు

బాపట్ల టౌన్: విద్యార్థి దశనుంచే సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఏవీవీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్‌వీఆర్‌వీ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఏవీవీ ఉన్నత పాఠశాలలో శనివారం మదర్‌థెరిస్సా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఎస్‌వీఆర్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ మదర్‌థెరిస్సా సమాజంలోని కుష్టు, క్షయ, హెచ్‌ఐవీ బాధితులకు సేవాకార్యక్రమాలు నిర్వహించి 1979లో నోబుల్ బహుమతిని పొందారన్నారు. మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, డి. బసవరాజు, ఉమాసుందరి, సత్యవతి, రమాకౌసల్య, సుమతి, బిందు, సాదుహెర్బర్ట్, కె. శ్రీనివాసులు, ఆనంద్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి మదర్ థెరిస్సా ఎనలేని కృషి

బాపట్ల టౌన్: పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన ఘనత మదర్‌థెరిస్సాకే దక్కుతుందని బీసీ సంఘాల సమైఖ్య కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాల మురళీ తెలిపారు. పట్టణంలోని చీలురోడ్డు సెంటర్‌లోని బీసీ సంఘం కార్యాలయంలో శనివారం మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప్పాల మురళీ మాట్లాడుతూ మహిళలు కేవలం వంట గదికే పరిమితం అవుతున్న తరుణంలో వారికి తోడుగా నిలిచి మహిళల్లో చైతన్య నింపిన ఘనత మదర్‌థెరిస్సాకే దక్కుతుందన్నారు. నేటి యువతరం మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సేవాకార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు పరిశా వెంకట్, జార్జి, కర్పూరపు వాసు, నోముల వీరాస్వామి, వేల్పూరి శ్రీనివాసరావు, చింతా కిషోర్, చేజర్ల సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కాస్మోటిక్స్ అందజేత

కర్లపాలెం: మదర్‌థెరిస్సా ఆశయాలకు అనుగుణంగా పేదలకు చేయూతనివ్వడం అభినందనీయమని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బిశెట్టి వెంకట రంగారావు అన్నారు. కరుణా జీవన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం రామకృష్ణా సేవాసమితి అధ్యక్షుడు తిమ్మరాజు వెంకటసుబ్బారావు ఆర్థిక సాయంతో కర్లపాలెం బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు పేస్ట్‌లు, సోప్‌లు స్టీలు గ్లాసులు పంపిణీ చేశారు. రంగారావు మాట్లాడుతూ కరుణా జీవన్ మినిస్ట్రీస్ ద్వారా ప్రతినెలా 25న పేదలకు సేవా కార్యక్రమాలు అందించటం ఆర్థికంగా సాహసోపేతమైందని చెప్పారు. మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఇనకొల్లు పోలీస్‌రావు మాట్లాడుతూ తమ స్నేహితులతో కలసి సేవా సంస్థలు ఏర్పాటు చేసి దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు శ్రీనివాసరావు,రాజేష్, సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన సదస్సు

బాపట్ల: అంధత్వాన్ని అధిగమించాలని శంకర్ నేత్రాలయం డాక్టర్ అశోక్ తెలిపారు. పట్టణంలోని విలియం బూత్ జూనియర్ కళాశాలలో సక్షమ్, ఫోరం ఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మన దేశంలో తగినన్ని కార్నియాలు లభ్యం కాకపోవడంతో ఏటా 20 వేల మంది అంధత్వానికి గురవుతున్నారన్నారు. అంధత్వాన్ని పూర్తిగా నిర్మూలించడానికి అందరూ ముందుకు వచ్చి, నేత్రదానాన్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో ఏటా లక్ష కార్నియాలు అవసరం ఉందని, కానీ 50 వేలు కార్నియాలే దానం చేస్తున్నారని, రానున్న మూడేళ్లలో దేశాన్ని అంధత్వ రహిత దేశంగా తీర్చిదిద్దాలన్నారు. ఫోరంఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీసాయిబాబు, సక్షమ్ కార్యవర్గ సభ్యులు ఎల్‌వీ బాలాజీ, వై. శ్రీనివాస్, కె. శివయ్య, ఎన్ .గోపిచంద్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జె. విక్లీవ్, కళాశాల అధ్యాపకులు టీజీ.ప్రసాదశర్మ, వి. పూర్ణచంద్రరావు, వీవీ ఆచారీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ నేత్రాలయ డాక్టర్ అశోక్

పశువుల చావిడి దగ్ధం

నాలుగు గేదెలకు గాయాలు

చింతాయపాలెం(కర్లపాలెం): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పశువుల చావిడి దగ్ధమై మూడు గేదెలకు స్వల్పంగాను, మరొక సూడి గేదకు తీవ్రంగాను గాయాలైన ఘటన చింతాయపాలెం ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. చావిడి యజమాని చల్లాపల్లి పద్మారావు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చింతాయపాలెం మన్నానగర్ ఎస్సీ కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పశువుల పాక పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో మూడు గేదెలు స్వల్పంగాను మరో సూడి గేదెకు తీవ్రంగా గాయాలయ్యాయి.

పోటీతత్వంతో చదవాలి

ఎంఈవో ఎస్. నిరంజన్



బాపట్లటౌన్: విద్యార్థులు పోటీతత్వంతో చదవాలని ఎంఈవో ఎస్. నిరంజన్ తెలిపారు. మండలంలోని కుక్కలవారిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కుక్కల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూట్లు, టై, బెల్టులను శనివారం ఎంఈవో విద్యార్థులకు అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారిని స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యాన్ని సాధించేంత వరకు పోరాడాలన్నారు. అదే విధంగా పాఠశాలలో నాటిన మొక్కలను శ్రద్ధగా పెంచేందుకు కృషిచేయాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఎంఆర్‌డీ దత్, మాజీ విద్యాకమిటీ చైర్మన్ మర్రి వెంకన్నరెడ్డి, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పేదలకు సేవచేస్తే దేవుడికి చేసినట్లే'

జనసేనా కార్యకర్త గోపాళం లక్ష్మికళ

బాపట్ల: పేదలకు సేవచేస్తే దేవుడికి చేసినట్లేనని జనసేనా కార్యకర్త గోపాళం లక్ష్మికళ తెలిపారు. పట్టణంలోని ఎయిమ్ ఫర్‌సేవా కేంద్రంలోని అనాథ విద్యార్థులకు వినాయకచవతి పండుగను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్క పేదవాడిలో దేవుడుంటాననే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు.

అధ్వానంగా పారిశుద్ధ్యం

- రోడ్లపై పారుతున్న మురిగునీరు
- దోమల బెడదతో అల్లాడుతున్న ప్రజలు
- ఫలితమివ్వని స్వచ్ఛ భారత్



అల్లూరు శివారు కుమ్మరి పాలెంలో నిలిచిన మురుగు నీరు



రోడ్ల పక్కన డ్రెయిన్ లేకపోవడంతో నిలిచిన మురుగు

పిట్టలవానిపాలెం: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు అధ్వానంగా ఉన్నాయి. వర్షం పడితే మురుగునీరు ఇళ్లలోకి చేరి ప్రజలు నానా అవస్థలు పడుతున్న పరిస్థితి. అల్లూరు శివారు కుమ్మరిపాలెం, అలకాపురం శివారు మండేవారిపాలెం గ్రామాల్లో వీధులు మురికి నీటితో నిండి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్, మరో వైపు రాష్ట్రప్రభుత్వం పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఆర్భాటపు ప్రచారాలు చేస్తున్నారు. అయితే ఆచరణలోకి వచ్చే మాత్రం అమలు కావడం లేదు.

అల్లూరు శివారు కుమ్మరిపాలెంలో ఇళ్లలోని మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో మురుగు నీటి కాలువలు ఏర్పాటు కోరుతూ గ్రామపంచాయతీ తీర్మానం చేసి ఇచ్చామని ఇప్పటి వరకు వాటి ఊసేలేదని సర్పంచి వాపోయారు. అదేవిధంగా అలకాపురం శివారు మండేవారిపాలెం గ్రామంలో తుపాన్ షెల్టర్ చుట్టుపక్కల లోతట్టుగా ఉండడంతో వర్షపు నీరు నిలిచి ఇబ్బందికరంగా మారింది. అంతే కాక గ్రామంలోని అంతర్గత రహదారులకు ఇరువైపులా పశువుల వ్యర్థాలను వేయడంతో వర్షం కురిసిన సమయంలో వ్యర్థాలతో పాటు కలిసి రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దోమల బెడద అధికమైందని ఆ ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు నిర్వహించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా దోమలు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల బెడద నుంచి తమను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

దోమలు ఎక్కువగా ఉన్నాయి



రహదారులు సక్రమంగా లేకపోవడంతో వర్షం నీరు నిలుస్తోంది. దీంతో దోమలు అధికంగా ఉన్నాయి. సిమెంటు రోడ్లు వేశారు కానీ కాలువలు లేకపోవడంతో మురుగు నీరు నిలుస్తుంది. సమస్యను పరిష్కరించాలి.

– కాళహస్తి, కుమ్మరిపాలెం

తీర్మానం పంపించాం



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయతీ తీర్మానం చేసి 8 నెలల క్రితమే పంపించాం. అయితే నేటి వరకు వాటి ఊసేలేదు. కుమ్మరిపాలెంలో కొందరు రోడ్డుకు అడ్డంగా మట్టితో కట్ట వేయడంతో మురుగునీరు రోడ్డుపై నిలుస్తుంది.

–బడుగు ప్రకాశరావు ,అల్లూరు సర్పంచి

పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలి



గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలి. గ్రామంలో అంతర్గత రహదారులు లోతట్టుగా ఉండడంతో వర్షపు నీరు నిలిచి చెరువును తలపిస్తున్నాయి.

– మండే విజయ్‌కుమార్, మండేవారిపాలెం

విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత



బాపట్ల టౌన్: విద్యార్థులు ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి తెలిపారు. మండలంలోని దరివాద కొత్తపాలెం గ్రామానికి చెందిన అసోది యలమందారెడ్డి జ్ఞాపకార్థం వారి తండ్రి అసోది బ్రహ్మానందరెడ్డి దరివాద కొత్తపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్‌ను రాఘవరెడ్డి చేతులమీదుగా అందజేశారు. పాఠశాల హెచ్ఎం కుసుమకుమారి, ఉపాధ్యాయులు నాగవర్ధన్, కృష్ణంనారాయణ, రాజారెడ్డి, మాధవి, సౌజన్య పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

రెడ్డిపాలెం(పిట్టలవానిపాలెం) : అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు బాపట్ల ఎక్సైజ్ ఎస్ఐ యాకూబ్ షరీఫ్ తెలిపారు. బాపట్ల ఎక్సైజ్ సీఐ అందించిన సమాచారం మేరకు ఎస్ఐ యాకూబ్ షరీఫ్ శనివారం సిబ్బందితో సహా వెళ్లి అనుమతి లేకుండా చందోలు శివారులో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 7 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండుకు పంపుతున్నట్లు తెలిపారు.

వైభవంగా విఘ్నేశ్వరుడి పూజలు



పిట్టలవానిపాలెంలో నిమజ్జనానికి తరలుతున్న గణేశుడు



గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్

పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో విఘ్నేశ్వరుడికి శుక్ర, శనివారాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో విఘ్నేశ్వరుడి నిలువెత్తు విగ్రహాలను వివిధ రూపాలలో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా జరిపించారు. వినాయకుడికి అత్యంత ఇష్టమైన పూలు, పండ్లను ఉంచి, పిండి వంటలను ప్రత్యేకంగా తయారు చేసి పూజా కార్యక్రమాలు జరిపించారు. పిట్టలవానిపాలెం మండలంలోని గోకరాజు నల్లిబోయినవారిపాలెం శివారు మన్నెం వారిపాలెంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి తెనాలి–నిజాంపట్నం పంటకాలువలో నిమజ్జనం చేశారు. అదేవిధంగా పోతనకట్టవారిపాలెం శివారు పుచ్చకుర్తివారిపాలెం, కొత్తపాలెం, గోకరాజునల్లి బోయినవారిపాలెం గ్రామాలలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాపట్లటౌన్: వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణ, మండలంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా వినాయకుడి మట్టిప్రతిమలను భక్తులకు అందజేశారు.

రెవెన్యూ గ్రామసభలతో భూసమస్యలు పరిష్కారం

జీఎన్‌పాలెం(పిట్టలవానిపాలెం): భూసమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చిన్నం సుధారాణి తెలిపారు. మండలంలోని గోకరాజునల్లిబోయిన వారిపాలెం గ్రామంలో శనివారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధానంగా భూములు ఆన్‌లైన్, అడంగల్, 1బి ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలను చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బత్తుల శ్రీనివాసరావు, సర్వేయర్ శ్రీధర్, ఆర్ఐ స్వప్న, వీఆర్వోలు సిరాజ్, జ్యోతి, వీరనాయుడు, కార్యాలయ టైపిస్టు జోషిబాబు, కంప్యూటర్ ఆపరేటర్ చేబ్రోలు వరప్రసాద్ ఉన్నారు.

కత్తిసాము జిల్లా జట్టుకు చింతాయపాలెం విద్యార్థులు

కర్లపాలెం: కత్తిసాము పోటీల్లో జిల్లా జట్టుకు తమ పాఠశాల విద్యార్థులు అండర్–14, 17 విభాగాల్లో ఎంపికయ్యారని చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం పిట్టు మల్లికార్జునరెడ్డి తెలిపారు. పాఠశాలలో జరిగిన సమావేశంలో జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.గోపీ మాట్లాడుతూ గుంటూరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. అండర్–14 విభాగంలో జి.ఈశ్వరి, టి.లక్ష్మీత్రివేణి, యు.మెర్సీరాణి, అండర్–17 విభాగంలో పి.సురేఖ, జి.స్వాతి, ఆర్ త్రివేణి ఎంపికయ్యారని ఆయన చెప్పారు.

జూనియర్ విద్యార్థులకు సీనియర్లే ఆదర్శం

యూనివర్సిటీ ఏజీ డీన్ డాక్టర్ టి. రమేష్‌బాబు




బాపట్లటౌన్: సీనియర్ విద్యార్థులు జూనియర్లకు గైడ్‌గా ఉండాలని వ్యవసాయ యూనివర్సిటీ డీన్ డాక్టర్ టి. రమేష్‌బాబు తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ టి. రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో చేరినప్పుడే నిర్ధిష్టమైన లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని దాని సాధన దిశగా పోరాడాలన్నారు. వ్యవసాయ ఇంజినీరింగ్ డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ డాక్టర్ డి. భాస్కరరావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ. మణి, అకడమిక్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, జి. రవిబాబు, డాక్టర్ ఎం. మాధవ, అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	ఖాళీ లేవు
రూ.100 గదులు	ఖాళీ లేవు
రూ.500 గదులు	ఖాళీ లేవు
సేవలు	
సహస్రదీపాలంకరణ సేవ–	ఖాళీ లేవు
వసంతోత్సవం	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	ఖాళీ లేవు

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు(లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు .సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు .సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలు.సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు.సీట్లు 7 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 5 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 27 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 9 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 14 ఖాళీ.

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

నిమ్మకాయల ధరలు

తెనాలి టౌన్ : తెనాలి మార్కెట్‌లో శనివారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.1500, గరిష్ట ధర రూ.2,000, మోడల్ ధర రూ.1,800 పలికింది.

తుళ్ళూరులో...

తుళ్ళూరు : రాయపూడి నిమ్మ మార్కెట్ లో రైతులు విక్రయించిన నిమ్మకాయల ధరల వివరాలిలా వున్నాయి. 50 కేజీల టిక్కీ పచ్చి నిమ్మకాయల ధర రూ.900 నుంచి రూ.1000 వరకు పలికింది. పండు నిమ్మకాయల ధర రూ.500 నుంచి రూ.800 వరకు పలికినట్లు వ్యాపారులు తెలిపారు.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 3007 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 930 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 618, తూర్పు కాలవ్కు 115, పశ్చిమ కాల్వకు 87 , నిజాంపట్నం కాల్వకు 141 క్యూసెక్కులు, హైలెవల్ చానల్‌కు 180 క్యూసెక్కులు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్ :నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం శనివారం 500.10 అడుగుల వద్ద ఉంది. ఇది 115.4682 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 619, లాసెస్‌కు 147 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 766 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 766 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 782.80 అడుగుల వద్ద ఉంది. ఇది 21.4520 టీఎంసీలకు సమానం.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	47	దోస	11
వంకాయ	30	సొర	10
బెండ	19	పొట్ల	14
మిర్చి	20	పెద్ద చిక్కుళ్ళు	35
కాకర	18	చామ	28
బీర	22	బీట్‌రూట్	25
క్యాబేజి	20	కీర	20
క్యారెట్	43	ఫ్రెంచిబీన్స్	56
దొండ	24	క్యాప్సికం	45
బంగాళదుంప	15	అల్లం	68
ఉల్లిపాయలు	24		
గోరుచిక్కుళ్ల	23		

కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర :	91, 99, 110
చికెన్ విత్ స్కిన్ :	176
చికెన్ స్కిన్‌లెస్ :	186

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
32.4°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వృద్ధుడి మృతి

కోయవారిపాలెం (ప్రత్తిపాడు): ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వృద్ధుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెం గ్రామానికి చెందిన నీలం జార్జి (65) శనివారం ఉదయం కడుపులో మంటతో స్వల్ప అస్వస్థతకు గురయ్యాడు. దీంతో భార్య రూతమ్మ, కూతురు అరుణలు జార్జిని ఆర్టీసీ బస్సులో గుంటూరు ఆస్పత్రికి తీసుకుని వెళుతున్నారు. కోయవారిపాలెం సమీపానికి చేరుకునే సరికి జార్జి గుండెపోటుతో అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. గమనించిన బంధువులు జార్జిని బస్సు నుంచి కిందకు దింపి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో భార్య, కూతురు కన్నీరుమున్నీరుగా విలపించారు.


జార్జి మృతదేహం వద్ద విలపిస్తున్న కూతురు

కారు ఢీకొని కూలీ మృతి


సురేష్ మృతదేహం

తెనాలి రూరల్ : కారు ఢీకొని కూలీ మృతి చెందిన సంఘటన తెనాలి-విజయవాడ రహదారిపై వీఎస్ఆర్ కళాశాల-కొలకలూరు గ్రామాల మధ్యలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కొలకలూరుకి చెందిన బండికట్ల సురేష్(34) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంటాడు. శుక్రవారం సైకిల్‌పై తెనాలి వైపు వస్తుండగా, వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన అనంతరం కారు వెళ్లిపోయింది. ఎస్ఐ డి. జయకుమార్, సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కారును తెనాలి మండలం సోమసుందరపాలేనికి చెందిన దిగా గుర్తించారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి



రేపల్లె రూరల్ : గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని నల్లూరుపాలెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి కథనం ప్రకారం... వేరుశనగ కాయలు అమ్ముకునేందుకు శనివారం మధ్యాహ్నం సమయంలో 60 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సున్న ఓ వృద్ధురాలు నల్లూరుపాలెం గ్రామానికి వచ్చింది. నడుస్తూ ముందుకు పడటంతో సమీపంలోని గ్రామస్తులు గమనించి ఆమెను పక్కనే ఉన్న బల్లపై పడుకోబెట్టి 108కి సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి ఆమెను పరిశీలించిగా అప్పటికే మృతి చెందింది. మృతురాలు కర్లపాలెం, బాపట్ల, చందోలు పరిసర ప్రాంతానికి చెందిన మహిళగా స్థానికులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు.

రైలు కిందపడి గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

తెనాలి రూరల్ : రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చుండూరు రైల్వేస్టేషను వద్ద శనివారం చోటుచేసుకుంది. తెల్ల టీషర్టు, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. వయస్సు 30 ఏళ్ల వయస్సు ఉంటుంది. చుండూరు పరిసర ప్రాంతానికి చెందిన వాడై ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జీఆర్పీ ఎస్ఐ కె. వెంకటయ్య దర్యాప్తు చేస్తున్నారు.

చిరు వ్యాపారికి టోకరా

యడ్లపాడు : చిరు వ్యాపారిని మాయమాటలతో బురిడీ కొట్టించి రూ.10వేలతో ఉడాయించిన ఘనుడి ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని కొత్మూరుకు చెందిన గాలిబ్ జాతీయ రహదారి అండర్ పాస్ వంతెన కింద తోపుడు బండిపై పండ్ల వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారి. ఆయన కుమార్తె కూడా వంతెన సమీపంలో సర్వీసు రోడ్డు పక్క బడ్డీ కొట్టును కొంతకాలంగా నిర్వహిస్తోంది. పది రోజుల కిందట రాత్రి 7 గంటల సమయంలో ఓ వ్యక్తి బడ్డీ కొట్టు వద్దకు వచ్చి టీ తాగి, సిగరెట్ వెలిగించుకుని వారితో మాటలు కలిపాడు. తాను చిలకలూరిపేటలో ఓ పెద్ద హోల్‌సేల్ షాపును నిర్వహించానని, ఇటీవల దాన్ని తీసేయగా సిగరెట్ ప్యాకెట్లు తదితర వస్తువులు రూ.20 వేల విలువైనవి ఉన్నాయన్నాడు. వాటిని సగం ధరకే ఇస్తానంటూ నమ్మబలికాడు. కావాలంటే మరుసటి రోజు రావాలంటూ 80198 03432, 82978 21927 నంబర్లను సైతం ఇచ్చాడు. అంతేకాకుండా కొట్టు యజమానురాలి కుమారుడి ఫోన్ నంబర్‌ను తీసుకుని ఆ రాత్రి పలుమార్లు ఫోన్ చేసి నగదు తీసుకు రమ్మన్నాడు. మరోకరు పోటీ పడుతున్నారని, పేదలైన మీకు సరుకును ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఫోన్ చేస్తున్నానంటూ తొందర పెట్టాడు. దీంతో మరుసటి రోజున కుమారుడైన మొబిన్‌కు రూ.10వేలు ఇచ్చి చిలకలూరిపేటకు వెళ్లి సరుకు తేవాలంటూ పురమాయించింది. తీరా నగదుతో పేటకు వెళ్లిన మొబిన్ అతనికి ఫోన్ చేయగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న టీస్టాల్ వద్దకు రావాలంటూ చెప్పాడు. కొద్దిసేపటికి అక్కడికి చేరుకున్న అగంతకుడు మొబిన్ వద్ద నగదు తీసుకుని టీ తాగమన్నాడు. టీ గ్లాసులు పెట్టేలోపు మాయం అయ్యాడు. తనకు ఇచ్చిన సెల్ నంబర్లకు ఫోన్ చేస్తే అవి పనిచేయకపోవడంతో తాము మోసపోయామని గ్రహించి ఇంటికి వచ్చేశాడు. మోసగాడి ఆచూకీ తెలుసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు పాఠశాల బస్సు దగ్ధం

దైద (గురజాల రూరల్) : బ్యాటరీలో నుంచి మంటలు వచ్చి పాఠశాల బస్సు దగ్ధమైన ఘటన మండలంలోని దైద గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... గురజాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల బస్సులన్నీ ఆయా రూట్లలో విద్యార్థుల్ని దించిన తర్వాత దైదలోని పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో రాత్రి పూట హాల్ట్ చేస్తారు. స్థానిక ఆక్స్‌ఫర్డ్ పాఠశాల బస్సు గురువారం విద్యార్థుల్ని వదిలిపెట్టి దైదలో ఉంచి డ్రైవర్ ఇంటికి వెళ్లాడు. శుక్రవారం తెల్లవారుజామున బస్సు దగ్ధం అవుతున్నట్లు గమనించిన స్థానికులు మంటలు ఆర్పారు. అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు పాఠశాల ప్రిన్సిపాల్ జి. అనంత కోటేశ్వరరావుకు సమాచారం ఇచ్చారు. ఆయన పోలీసులకు సమాచారం అందించారు. ఎస్.ఐ. సీహెచ్. వెంకట సురేష్ ఘటన స్థలానికి చేరుకొని బస్సును పరిశీలించారు. బ్యాటరీ నుంచి మంటలు వచ్చి దగ్ధమైనట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొన్నారు.


దగ్ధమైన పాఠశాల బస్సు

బంగారు ఆభరణాల చోరీ

నరసరావుపేట టౌన్ : చోరులు ఇంట్లోకి ప్రవేశించి 15 సవర్ల బంగారు ఆభరణాల్ని దోచుకెళ్లిన సంఘటన శుక్రవారం పట్టణంలో వెలుగు చూసింది. బరంపేట వినాయకుని గుడి సమీపంలో నివాసముండే షేక్ వహీదా గురువారం రాత్రి ఇంటికి తాళం వేసి కొత్తగా కొనుగోలు చేసిన మరో ఇంటిలో నిద్ర చేసేందుకు వెళ్లారు. శుక్రవారం సాయంత్రం వచ్చి తలుపులు తెరచి చూడగా బీరువాలోని 15 సవర్ల బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కనిపించలేదు. ఇంటి వెనుక భాగం నుంచి దుండగులు తలుపు తీసుకొని లోనికి ప్రవేశించినట్లు గుర్తించారు. ఆమె ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విష పురుగు కాటుకు బాలుడి మృతి

మిరియాల(కారంపూడి) : ఆవులకు మేత వేయడానికి వెళ్లిన బాలుడు విష పురుగు కాటుకు బలయ్యాడు. మండలంలోని మిరియాల గ్రామ పరిధి ఆవుదేవరపురంలో శుక్రవారం రాత్రి చిట్టేటి అనిల్(12) ఇంటి దగ్గర ఉన్న కొట్టంలో ఆవులకు మేత వేయడానికి వెళ్లాడు. ఈ సమయంలో ఏదో కుట్టింది. బాలుడు కంగారుగా ఇంటికి వచ్చి తల్లిదండ్రులు గురవులు, సీతమ్మలకు తెలిపాడు. వారు కొట్టంలో వెతకగా తేలు ఒకటి కన్పిస్తే దాన్ని చంపేశారు. తర్వాత అనిల్‌కు గ్రామంలో పసరు వైద్యం చేయించారు. పరిస్థితి విషమించడంతో నర్సరావుపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. అతడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. గురవులు దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో అనిల్ పెద్దవాడు. మరో కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సువర్ణకుమారి, హైస్కూలు హెచ్ఎం రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం సంతాపం వ్యక్తం చేశారు.

ఉపరాష్ట్రపతికి అపూర్వ స్వాగతం

గన్నవరం రూరల్/హనుమాన్ జంక్షన్ రూరల్/కృష్ణలంక : గన్నవరం ఎయిర్‌పోర్టునుంచి ప్రకాశం బ్యారేజీ వరకు శనివారం దారిపొడుగునా భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు అపూర్వ స్వాగతం లభించింది. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై తొలిసారిగా రాష్ట్రానికి విచ్చేసిన ఆయనకు ప్రభుత్వం ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేసింది. గవర్నర్ ఈసీఎల్ నరసింహన్, సీఎం చంద్రబాబు నాయుడులతో పాటు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వెంకయ్యనాయుడు ప్రజలకు అభివాదం చేస్తూ విమానాశ్రయంలో నుంచి వెలుపలకు వచ్చారు.



గన్నవరం విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీగా వస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, వాహనంపై సీఎం చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్

పాఠశాల విద్యార్థుల స్వాగతం

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఉద్యోగులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. జాతీయ జెండాలను పట్టుకుని ఆయనకు సెల్యూట్ చేశారు. గన్నవరం వీఎస్ సెయింట్ జాన్స్ విద్యార్థులు బ్యాండ్ మేళంతో, డప్పు వాయిద్యాలతో అలరించారు. కొమ్ము కోయ నృత్యాలు, డప్పుల మోతలు, బేతాళ వేషాలు, తప్పెట గుళ్లు, కోలాటం, మత్స్యకారుల సంప్రదాయ నృత్యాలు, గిరిజన నాట్యాలతో ఎయిర్‌పోర్టు ఆవరణ పండుగ వాతావరణంతో అలరారింది. ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుకు ఇరువైపులా నిలుచున్న వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపరాష్ట్రపతికి చేతులు ఊపుతూ, జాతీయ జెండాలు ఊపుతూ స్వాగతం పలికారు. తొలుత ఎయిర్‌పోర్టులో ఆయనకు ఇరు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, సీఎం చంద్రబాబునాయుడు, శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్, కేంద్ర మంత్రులు అశోక్‌గజపతి రాజు, సుజనా చౌదరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, నక్కా ఆనంద్‌బాబు, డీజీపీ నండూరి సాంబశివరావు, కలెక్టర్ లక్ష్మీకాంతం, సీపీ గౌతం సవాంగ్, ఎంపీలు సీఎం రమేష్, కేశినేని నాని, గల్లా జయదేవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, జెడ్పీచైర్మన్ గద్దె అనురాధ, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వల్లభనేని వంశీమోహన్, ఆర్డీవో రంగయ్య స్వాగతం పలికారు.

ఆదర్శ రాజకీయనేత ఆలపాటి

శతజయంతి ఉత్సవ సభలో ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు నివాళి

తెనాలి : ఏ పదవిని చేపట్టినా దక్షతతో నిర్వహించి, తనకొచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ అతి తక్కువకాలంలో ఏ రాజకీయ నాయకుడు చేయనంత అభివృద్ధిని చేసినందునే ఆలపాటి వెంకట్రామయ్య నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయారని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. తెనాలిలో శనివారం సాయంత్రం మాజీమంత్రి ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి వేడుకల్లో భాగంగా స్థానిక చావాస్ గ్రాండ్ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సభకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలపాటి వెంకట్రామయ్య విగ్రహాన్ని, ఆయనపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ఆలపాటి సేవలను కొనియాడారు. ఆహ్వానకమిటీ తరపున మాజీ ఎమ్మెల్యే, వెంకట్రామయ్య మనుమరాలు డాక్టర్ గోగినేని ఉమ స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ ఎంపీలు యడ్లపాటి వెంకట్రావు, యలమంచిలి శివాజీ, డాక్టర్ డీఎల్ఎన్ ప్రసాద్, ఆలపాటి తులసి, పొన్నూరు ఎమ్మెల్యే డి.నరేంద్ర కుమార్, శాసనమండలి ప్రతిపక్ష నేత డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, తెనాలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలపాటి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నమస్కరిస్తున్న వెంకయ్యనాయుడు



అలరించిన జాలరి నృత్యం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రామవరప్పాడు : ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుకు రూరల్ మండలంలో ఘన స్వాగతం లభించింది. గూడవల్లి నుంచి రామవరప్పాడు వరకూ జాతీయ రహదారికి ఇరువైపులా పలు కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వాగతం పలికారు. రామవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిడమానూరు జెడ్పీ పాఠశాల, విజ్ఞాన్ విహార్, వివేకానంద కాన్సెప్ట్ స్కూల్, స్లెట్, రవీంద్రభారతి వంటి పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఒకపక్క, ఎస్సార్కే ఇంజనీరింగ్ కళాశాల, ఎస్ఆర్ఆర్, పలు కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు మరో పక్క రహదారికి ఇరు వైపులా నిలబడి జాతీయ జెండాలు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న పలు కంపెనీల కార్మికులు, షోరూమ్‌ల సిబ్బంది కూడా స్వాగతం పలికారు. గన్నవరం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గవర్నర్ నరసింహన్‌తో బయలుదేరిన వెంకయ్య నాయుడు ప్రజలకు, విద్యార్థులకు అభివాదం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. రామవరప్పాడు రింగ్ సమీపంలో వెంకయ్య నాయుడుకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన బేతాళ నృత్యాలు, కోలాటం, విచిత్ర వేషధారణ, డప్పు వాయిద్యాలు, రుషుల వేషాలతో ఆకట్టుకున్నారు.



ఆకట్టుకున్న బేతాళ నృత్యం

భారీగా జన సమీకరణ

కృష్ణలంక(విజయవాడ) : భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు స్వాగతం పలికే నిమిత్తం భారీగా జనాన్ని సమీకరించారు. గన్నవరం నుంచి విజయవాడ వరకు ఉన్న మార్గమధ్యంలో ఉన్న పలు విద్యాసంస్థల విద్యార్థులను రహదారికిరువైపులా నిలబెట్టారు. వీరికితోడు ప్రభుత్వ యంత్రాంగం డ్వాక్రా మహిళలను, రేషన్ షాపుల డీలర్ల ద్వారా వందలాది మంది వినియోగదారులను సమీకరించారు. ఉదయం 7 గంటల నుంచి వారిని రోడ్లపైకి తీసుకువచ్చి నిలబెట్టారు. గంటల కొద్దీ వారిని రోడ్లపై నిలబెట్టడంతో వారు కాలకృత్యాలు తీర్చుకునేందుకు నానాయాతన పడ్డారు. ఉపాధి హామీ అధికారులు కూలీలను, డీఆర్‌డీఏ, వెలుగు సిబ్బంది డ్వాక్రా మహిళలను తరలించారు. వీరందరిని ఆయా గ్రామాల నుంచి ప్రయివేటు విద్యాసంస్థల బస్సుల్లో చేర్చారు. అల్పాహారం, మంచినీరు సరిగా అందక నానా అగచాట్లు పడ్డారు. .

రేషన్ డీలర్లకు ఆదేశాలు

పౌర సరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తమ శాఖ అధికారులను చౌకధరల దుకాణాల డీలర్ల ద్వారా కార్డుదారులను తరలించాలని ఆదేశించినట్లు సమాచారం. దాంతో పౌర సరఫరాల శాఖ అధికారులు జిల్లాలో ఒక్కో రేషన్ షాపు నుంచి కనీసం 10 మంది కార్డుదారులను తరలించాలని డీలర్లను ఆదేశించారు. విజయవాడ నగరంలోని సుమారు 500 మంది చౌకధరల దుకాణం డీలర్లు ఒక్కో డీలరు కనీసం 10 మందిని తరలించాలని ఆదేశించారు. అధికారుల ఆదేశం మేరకు డీలర్లు కూడా పెద్దసంఖ్యలో రేషన్ కార్డుదారులను తరలించారు.

వామ్మో... ట్రాఫిక్ జామ్

ట్రాఫిక్ మళ్లింపులో పోలీసుల విఫలం

విజయవాడ : వీఐపీల పర్యటనలు ఉన్నాయంటే ప్రజలు ట్రాఫిక్ కష్టాలతో చుక్కలు చూస్తున్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శనివారం పర్యటనలో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారు. దాంతో ప్రజలు, వాహనచోదకులు నానా అగచాట్లు పడ్డారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తగిన చర్యలు సరిగా చేపట్టకపోవడంతో జాతీయ రహదారులపై వెళ్లే వాహనాలు, నగరంలో ప్రజలు అష్టకష్టాలు పడ్డారు.జాతీయ రహదారులపై వెళ్లే భారీ వాహనాలను నిలిపి వేశారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజి వద్దకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వెళ్లేందుకు దాదాపు రెండు గంటలు పట్టింది. ఉదయం 9.30 గంటలకు ప్రత్యేక విమానంలో దిగిన వెంకయ్యనాయుడు ప్రకాశం బ్యారేజ్‌ని 11.30గంటలకు దాటారు. అంతకుముందు గంటనుంచి పోలీసులు జాతీయ రహదారులపై భారీ వాహనాలను, నగరంలో అన్ని రకాల వాహనాలను నిలిపి వేశారు. మూడుగంటల పాటు నగరంలో పలు ప్రాంతాలలో ఎక్కడి వాహనాలు అక్కడే జామ్ అయిపోయాయి. అటు ముందుకు వెళ్లలేక, ఇటు వెనక్కి వెళ్లలేక నానా అగచాట్లు పడ్డారు. ప్రధానంగా బందరు రోడ్డులోకి రాకపోకలు పూర్తిగా బంద్ చేశారు. రామవరప్పాడు రింగ్‌నుంచి బెంజిసర్కిల్ వరకు జాతీయ రహదారిని దాటేందుకు నగరంలో ప్రధానంగా ఏలూరు రోడ్డు, బందర్ రోడ్డు, ఐదోనంబర్ రోడ్డులో నుంచి వాహన చోదకులు నానా ఇబ్బందులు పడ్డారు. విజయవాడ పట్టణం నుంచి ఆటోనగర్, పటమట, బందరు, ఏలూరు ప్రాంతాలకు వెళ్లేందుకు, అటువైపునుంచి నగరంలోకి రావడానికి ప్రత్యామ్నాయ మార్గం లేక వాహన చోదకులు అష్టకష్టాలు పడ్డారు. ప్రకాశం బ్యారేజీ, వారధిపై రాకపోకలు సాగించే వాహనాలను కూడా నిలిపివేశారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను నందిగామ వద్దే నిలిపి వేశారు. గుంటూరు నుంచి వచ్చే వాహనాలను కూడా నిలిపి వేశారు. గంటల కొద్దీ రోడ్లపై ట్రాఫిక్ జామ్ అవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఫలితంగా ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలకు వెళ్లే వాహన చోదకులు గంటల కొద్దీ రోడ్లపై ప్రయాసలు పడ్డారు.





వి. రాజ్యలక్ష్మి, వినుకొండ



పి. గీతాకిరణ్, సంజీవయ్యనగర్, గుంటూరు



జి. రమ్య, గుజ్జనగుండ్ల, గుంటూరు



షేక్ షహీద్, నరసరావుపేట



రాంప్రసాద్, అరండల్‌పేట, గుంటూరు



శ్రీనివాసరెడ్డి, ఎన్జీవో కాలనీ, గుంటూరు

ఎకో దంత ఉపాస్మహే..!



బి.కె. వీణ, అమరావతి రోడ్, గుంటూరు

వినాయకచవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మట్టి ప్రతిమల పట్ల భక్తులు మక్కువ చూపారు. సాక్షి ఆధ్వర్యంలో చేపట్టిన 'సెల్ఫీ విత్ గణేశా'కు అధిక సంఖ్యలో మట్టి విగ్రహాల వద్ద సెల్ఫీలు దిగి పంపారు. పర్యావరణ పరిరక్షణలో తామూ భాగస్వామ్యమయ్యామని చాటి చెప్పారు.



సెల్ఫీ విత్ గణేశా

రూ 15,000/-

బహుమతులు గెలుచుకోండి

సాక్షి

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి కార్పొరేట్ వెంచర్స్ అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9177161717కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సోలేషన్ బహుమతులు అందుకోండి.

నవరత్నాలు నవశకానికి నాంది



సభలో మాట్లాడుతున్న జంగా కృష్ణమూర్తి, వేదికపై కాసు మహేష్‌రెడ్డి, ఇతర వైఎస్సార్ సీసీ నాయకులు



సభకు హాజరైన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు



మాట్లాడుతున్న కాసు మహేష్ రెడ్డి

దాచేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించే నవరత్నాలు నవశకానికి నాంది పలుకుతాయని ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి అన్నారు. పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ షేక్ జాకీర్ హుస్సేన్ అధ్యక్షతన దాచేపల్లిలోని విజయభాస్కర కల్యాణ మండపంలో నవరత్నాల సభ శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జంగా మాట్లాడుతూ నవరత్నాలతో రాజన్న పాలన అందుతుందన్నారు.

అన్న వస్తున్నాడు..మంచి రోజులు తెస్తున్నాడు: వైఎస్సార సీపీ నేత మహేష్‌రెడ్డి

నవరత్నాలతో జగనన్న వస్తున్నాడని, తన వెంటే పేద ప్రజల కోసం మంచి రోజులను తెస్తున్నాడని సమన్వయకర్త మహేష్‌రెడ్డి చెప్పారు. ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు జరగాలన్న నిండు మనస్సుతో జగనన్న నవరత్నాలులాంటి తొమ్మిది పథకాలను ప్రకటించారని తెలిపారు. జగన్‌ను సీఎం చేయటం కోసం నాయకుడు ఒక మెట్టు కిందకు దిగి కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని, బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

స్థానిక ఎమ్మెల్యే దోపిడీ

స్థానిక ఎమ్మెల్యే మాదిరిగా గనుల్లో, కమిషన్లు దోచుకుని దాచుకోవాల్సిన గతి పట్టలేదని, నీతిగా నిజాయితీ బతుకుదామని ఆయన చెప్పారు. 'మీ ప్రతి అడుగులో నేనుంటాన'ని మహేష్‌రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.
ఎమ్మెల్యే అండతో టీడీపీ నేతలు పెట్టే తప్పుడు కేసులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. సభలో పార్టీ మండలాలు, పట్టణాల కన్వీనర్లు మునగా పున్నారావు, సిద్ధాడపు గాంధీ, అన్నారావు, పిచ్చిరెడ్డి, రామారావు, సింగరయ్య, జెడ్పీటీసీలు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వీరభద్రుని రామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రేపాల శ్రీనివాసరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మందపాటి రమేష్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కొౌతారు నరసింహారావు, రైతు విభాగం, సేవాదళ్, మైనార్టీ సెల్, యువజన విభాగాల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల లింగారెడ్డి, షేక్ సైసావలి, షేక్ సుభాని, వెలిశల అనీల్‌కుమార్, సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్ రెడ్డి, పాలడుగు చిన జానేసు, నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, కుందూరు తిరుపతిరెడ్డి, పోలు వీరారెడ్డి, అంబటి శేషగిరిరావు, కొప్పుల సాంబయ్య, కత్తి చలమరాజు, చల్లా కాశీబాబు, తాడిపర్తి ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు చైర్మన్‌ను నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం డిమాండ్

విజయవాడ కల్చరల్ : ఎంతోకాలంగా ఖాళీగా ఉన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 13 జిల్లాల్లోని వేలాది మంది రచయితలు, రచయిత్రులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రచురించుకున్న గ్రంథాలు ప్రభుత్వ పరంగా కొనుగోళ్లు ఆగిపోయాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవి భర్తీ చేసి పుస్తకాల కొనుగోళ్లు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం రచయితలకు అండగా నిలబడతామని హామీ ఇచ్చిందని, అయితే ఆ విషయంమరిచిందని విమర్శించారు. గ్రంథాలయ పన్ను కింద కోట్లాది రూపాయలను వసూలు చేస్తూ, అవి గ్రంథాలయ సంస్థలకు విడుదల చేయకపోవటం వల్ల ఆ సంస్థలు దాతల మీద ఆధారపడి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను నియమించి, స్థానిక సంస్థల ద్వారా వసూలు చేసిన మొత్తాన్ని గ్రంథాలయాల అభివృద్ధికి వినియోగించాలని కోరారు.



తాము తయారుచేసిన విగ్రహాల వద్ద కాటూరి రవిచంద్ర, వెంకటేశ్వరరావు

ఎందరో మహానుభావులు


భగత్‌సింగ్, చత్రపతి శివాజీ, ఝాన్సీరాణి, టిప్పు సుల్తాన్ నుంచి రాజా వడయార్, పింగళి వెంకయ్య వరకు, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్, వల్లభబాయ్ పటేల్ వరకూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి సుబ్రహ్మణ్య భారతి, ఎంజీఆర్, ఎన్టీఆర్ వరకూ మొత్తం 34 మంది భారత ప్రముఖుల విగ్రహాలను ఒకచోట చూసే అవకాశం నిజంగా అద్భుతం కదూ! స్థానిక సూర్య శిల్పశాల యువ శిల్పకారుడు కాటూరి రవిచంద్ర కారణంగా ఇది సాధ్యమైంది. స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి రోడ్డులోని వీరి శిల్పశాల పక్కనే కొలువుదీర్చిన ఈ విగ్రహాలను స్థానికులు చూసి ఆశ్చర్యపోతున్నారు. బెంగళూరు రాజరాజేశ్వరినగర్‌లోని జేపీ పార్కులో ప్రతిష్ఠించేందుకు సిద్ధంచేసిన విగ్రహాలివి. అక్కడి ఎమ్మెల్యే మునిరత్నం నిర్ణయించి, సూర్య శిల్పశాలకు ఆర్డరిచ్చి తయారుచేయించారు. ఈ ఫైబర్ విగ్రహాలను శనివారం బెంగళూరు తరలించారు. దీనికిముందు ఆయా విగ్రహాలను ఇలా ప్రదర్శించారు. ఈ అవకాశం తెలుగు రాష్ట్రానికి చెందిన తమకు లభించటం ఆనందంగా ఉందని రవిచంద్ర, శిల్పశాల వ్యవస్థాపకుడు కాటూరి వెంకటేశ్వరరావు చెప్పారు. – తెనాలి

Trend

సమయాన్ని స్పిన్ చేద్దాం

సమయం ఎవరికైనా విలువైనదే. కొన్ని సందర్భాల్లో దాన్ని ఎలా కొనసాగించాలి. ఖాళీ సమయాల్లో ఏం చేయాలి?.. అని ఆలోచించినప్పుడు ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ప్రస్తుతం నగరంలో పిల్లల దగ్గర నుంచి యువ తరం, మహిళలు ఇలా చాలామంది స్పిన్నర్స్‌తో గడుపుతూ ఆ లోటును భర్తీ చేసుకుంటున్నారు. ఒకవైపు ఆటవిడుపు గానూ, మరోవైపు సరదాగానూ ఉండే ఈ పరికరం ఖరీదు కూడా తక్కువే కావడంతో ఇప్పుడు అందరికీ ఇదో ట్రెండ్. రూ.30 నుంచి రూ.1,000 వరకూ ఇవి అందుబాటులో ఉన్నాయి.

– గుంటూరు వెస్ట్





స్పిన్నర్స్ అంటే..

ఇంతకీ స్పినర్స్ అంటే బొటన వేలి మధ్య వేలు (మిడిల్ ఫింగర్) మధ్యన పెట్టుకుని గిర్రున తిప్పితే చాలా సమయం వరకూ అది ఆగకుండా తిరుగుతుంది. చిన్న బేరింగ్ సహాయంతో ఇది తిరుగుతుంది. ఆడే వారికే కాదు చూసే వారికీ సరదాగా అనిపించడం దీని ప్రత్యేకత. ప్రయాణ సమయాల్లో, తీరిక వేళల్లో వీటిని ఎక్కువ ఉపయోగిస్తున్నారు.

అందుబాటులో

అనేక రకాలు

స్పిన్నర్స్‌లో వివిధ రకాలు ఉన్నాయి. మూడు చక్రాలు, నాలుగు చక్రాల స్పిన్నర్స్ మార్కెట్‌లో లభిస్తున్నాయి. ప్లాస్టిక్ దగ్గర నుంచి ఇత్తడి, స్టీలు, బ్రాంజ్ ఇలా అనేక రకాల మెటీరియల్స్‌లో లభిస్తున్నాయి. రాత్రివేళ లైట్లు వెలిగేవి కూడా ఉన్నాయి. పిల్లల కోసం స్పైడర్ మ్యాన్, బొమ్మల రూపాల్లోనూ అందుబాటులోకి తెస్తున్నారు. రకరకాల ఆకారాల్లో లభించడంతో అందరు కొంటున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

ఉపయోగాలు

స్పినర్స్‌తో కొన్ని ఉపయోగాలు ఉన్నాయంటున్నారు. దీంతో కొంతసేపు ఆడుకుంటే మానసిక ఒత్తిడి తగ్గిపోతుందంటున్నారు. సిగిరెట్ తాగేవారు కూడా చేతివేళల్లో సిగిరెట్ బదులు స్పిన్నర్స్ పెట్టుకుని తిప్పుతుంటే కొంత సమయాన్ని తేలిగ్గా దాటేయెచ్చు. దీంతో కొంత ఏకాగ్రత, చేతివేళ్లకు కొంత వ్యాయామం కూడా లభిస్తుంది. అదే పనిగా సెల్ ఫోన్ వాడేవారు దీనిని ఉపయోగిస్తే బాగుంటుందని, ఫోన్ వాడకం కొంతవరకు తగ్గించవచ్చని చెబుతున్నారు. వీటితో నష్టం కూడా లేకపోలేదు. ఎక్కువగా స్పిన్ చేయడం వల్ల ముఖానికి తగిలి గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి.



బన్నీ చేతిలో స్పిన్నర్

డీజే-దువ్వాడ జగన్నాథమ్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో బన్నీ చేతిలో ఈ స్పిన్నర్ కనిపించింది. అదే కాదు చాలా వేడుకల్లో ఆయన స్పిన్నర్‌తో ఆడుకుంటూ కనిపించారు. అప్పడప్పుడు షూటింగ్ సమయాల్లోనూ ఆయన దీనిని వినియోగిస్తున్నారు. మహేశ్‌బాబు కుమారుడు గౌతమ్ కూడా స్పిన్నర్‌తో ఆడుకుంటున్న దృశ్యాలు యూట్యూబ్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో ఈ వస్తువుపై యూత్ ఎక్కువ ఆసక్తి పెంచుకుంటోంది.



సమయం ఇట్టే గడిచిపోతుంది

స్పిన్నర్‌తో కాలక్షేపం చేయడం వల్ల పెద్దగా బోర్ అనిపించడం లేదు. యువత అధికంగా వీటిని కొంటున్నారు. పిల్లలకు కూడా ఇది మంచి ఆటవస్తువు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందం పొందుతారు. ఇతర దేశాలకు చెందిన స్పిన్నర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

– శ్రీనివాసరెడ్డి, గుంటూరు

జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన భారీ గణనాథుడి విగ్రహాన్ని చూసేందుకు తరలివచ్చిన భక్తులు





గణనాథం.. నమామ్యహం

డూండీ గణేష్ సేవాసమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో మట్టితో నిర్మించిన 72 అడుగుల గణనాథుడికి శుక్రవారం పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకే వేదమంత్రాల మధ్య పండితులు వాస్తుపూజ జరిపారు. నవగ్రహాలను ఆవాహన చేస్తూ అగ్నిప్రతిష్ట చేశారు. ఉదయం భక్తుల సంఖ్య తక్కువగానే కనిపించినా.. సాయంత్రం భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం నాటి కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శనివారం పూజా కార్యక్రమాలు ఉదయం 8 గంటలకే ప్రారంభమయ్యాయి. రుషి పంచమి సందర్భంగా పరాశరం పట్టాభిరామాచార్యులు పర్యవేక్షణలో మహాశని దోష నివారణ యజ్ఞం నిర్వహించారు. ఉభయదాతలకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గడ్డం రవి, వ్యవస్థాపకుడు పారేపల్లి రాకేష్‌తోపాటు సమితి సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాగా, సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో వినాయక చవితి పూజలు జరిగాయి.

– విజయవాడ కల్చరల్



ప్రేమను వదులుకోలేక..

రహీంకు విజయవాడ ఆటోనగర్‌లో వల్కనైజింగ్ షాపు ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొద్దినెలల క్రితం పావురాల పెంపకం ఆపేశాడు. వాటి పోషణ బరువై మిన్నకుండిపోయాడు. కానీ, పావురాల జ్ఞాపకాలు మరవలేక నిత్యం కలత చెందేవాడు. వారం గడవక ముందే మళ్లీ వాటిని తెచ్చి పెంచడం ప్రారంభించాడు. ఎప్పటికీ అవే తన జీవితం అంటున్నాడు.

అ..దృష్టం.. అంటే మనం చూడలేనిదని అర్థం. లక్ అనేది ఎదురుగా కనిపించదు గానీ, అది ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. కానూరులోని సనత్‌నగర్‌కు చెందిన రహీం అదృష్టాన్ని మాత్రం మొదట్లో అంతా అరిష్టమన్నారు. పావురాల పెంపకం మంచిదికాదని చెప్పారు. కానీ, ఇప్పుడు ఆయన పావురాల స్పెషలిస్టు. ఒకటి కాదు.. రెండు కాదు.. 100కుపైగా 50జాతుల పావురాలు అదృష్టాన్ని తెచ్చి ఆయన ఒళ్లో వాల్చాయి.

- శాంతి కపోతాలు ఆయన ప్రియనేస్తాలు..
- 50 జాతుల పావురాలు వందకు పైగా పెంపకం
- కన్నబిడ్డల్లా సాకుతున్న పెనమలూరుకు చెందిన రహీం

ప్రేమ పావురం









పెనమలూరు : సాధారణంగా మనిషి చప్పుడు వినపడగానే పావురాలు రివ్వున ఎగిరిపోతాయి. కానూరు సనత్‌నగర్ పెద్ద మసీదు రోడ్డులో ఉంటున్న షేక్ అబ్దుల్ రహీం (35) వస్తే మాత్రం ఒళ్లో వచ్చి వాలతాయి. ఇల్లు చిన్నదే అయినా ఆయన కుటుంబం మాత్రం పెద్దదే. భార్య షాహీనా, పిల్లలు అమానుల్లా, షాఫియా, షాజియాతో పాటు వందకుపైగా పావురాలు ఉంటున్నాయి. ఇంటిపైన పావురాలకు ప్రత్యేకంగా షెడ్డువేసి వాటికి గూడు ఏర్పాటుచేశారు. రహీం తన ఐదో ఏట నుంచే పావురాలను చూసి వాటిపై ప్రేమ పెంచుకున్నాడు. తాత అమానుల్లా అతనిని ప్రోత్సహించాడు. ఆ తరువాత తండ్రి అబ్దుల్‌సలాం కూడా రహీంకు సహకరించడంతో 30 ఏళ్లుగా వాటిని పెంచుతున్నాడు. ఆ తరువాత విజయవాడలోని శేషసాయి కల్యాణమండపంలో 2004లో జరిగిన ఎగ్జిబిషన్ ఆయన జీవితాన్నే మార్చేసింది. లబ్బీపేటకు చెందిన అక్రమ్ దేశవిదేశాలకు చెందిన పావురాల ఎగ్జిబిషన్ పెట్టగా, వాటిని చూసేందుకు వెళ్లాడు. పావురాలపై రహీం ఆసక్తిని గమనించిన అక్రమ్ విలువైన రెండు పక్షి రకాలను ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఇక అప్పటి నుంచి పావురాలను పెంచాలన్న ఆసక్తి రహీంలో మరింత పెరిగింది. ప్రస్తుతం వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా రకరకాల పావురాలను బుక్ చేసుకుని తెచ్చి పెంచుతున్నారు.

అందరి సహకారంతో..

అందరి సహకారంతో పావురాలు పెంచుతున్నాను. స్థానికంగా ఉన్న వైద్యులు కూడా మందులు ఉచితంగా ఇస్తున్నారు. నాకు ఓపిక ఉన్నంత కాలం పావురాలు పెంచుతూనే ఉంటా. ఇప్పుడిప్పుడే శుభ కార్యాలకు పావురాలను తీసుకువెళ్తున్నాను. ఆర్థిక ఇబ్బంది కొంత తగ్గింది. – రహీం

పావురాలకు కేరాఫ్..

రహీం వద్ద 50 రకాలు పావురాలు ఉన్నాయి. వాటిలో హనాపొటర్, రివర్సింగ్, నార్విచ్, మ్యాక్ పొటర్లు ఉన్నాయి. అలాగే, షీల్డుపొటర్, పెన్సిల్ పొటర్, లిల్లీ పొటర్, అమెరికన్ ఫాల్టీల్, ఇండియన్ ఫాల్టీల్, షీల్డ్ ఫాల్టీల్, ఫ్రిల్‌వ్యాక్, జాకోవిల్, జర్మన్‌నన్.. ఇలా ప్రపంచ దేశాలకు చెందిన అనేక రకాల పావురాలను ఆయన పెంచుతున్నాడు. నెమలిలా పురివిప్పడం, గొంతు కింద బెలూన్ రావడం, జుట్టు ఉంగరాల్లా ఉండటం, చిలకముక్కు పావురాలు, కోడిరూపంలో ఉండే పావురాలు ఇలా అనేక రకాలు రహీం వద్ద ఉన్నాయి.



కొత్త తరహా వ్యాపారం..

పావురాల పెంపకం ఆర్థిక భారం కావడంతో రహీం కొత్తతరహా వ్యాపారానికి శ్రీకారం చుట్టాడు. తాను పెంచుకుంటున్న పావురాళ్లను శుభకార్యాలకు తీసుకెళ్లి వాటితో ప్రదర్శన ఇప్పిస్తున్నాడు. స్టేజిపై ఉంచి వాటి అందాలను చూపిస్తున్నాడు. ఇలా వచ్చిన సొమ్ముతో ఆర్థికంగా వెసులుబాటు కలగడంతో పాటు పావురాళ్లకు మేత, వ్యాధులు రాకుండా మందులు ఏర్పాటు చేస్తున్నాడు. రహీం వద్ద ఉన్న పావురాళ్లు జత రూ.15వేలు పలుకుతున్నా.. వాటిని విక్రయించే ప్రసక్తే లేదని చెబుతున్నాడు.



EDUCATION



■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597461]

■తక్కువ ఖర్చుతో డైరెక్ట్ 10th, ఇంటర్ (సింగిల్ సిట్టింగ్) BA,B.Com,B.Sc,MA,M.Com, M.Sc, MBA డిప్లొమాఅన్ని మెడికల్‌కోర్సులు అన్ని గవర్న మెంట్‌జాబ్‌లకు ఉపయోగపడును. 9248884883 [G-617322]

■డైరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్సిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-408]

■MBBS, BDS, BAMS, BHMS, (గైడెన్స్ కొరకు),10th, ఇంటర్, AP Nos, NIOS, డిగ్రీ, PG (all groups) BTech,MTech, BEd, MBA, MCA. Dr.సలాం ☎ 99639 11565 [G-597389]

■ఒకే సం॥లో/2 1/2 సం॥ B.Sc, B.Com, B.Tech, BA, ఇంటర్, Xలను అన్ని Govt Jobలకు పాస్ గ్యారంటితో పొందుటకు 28-8-17 లోగా సంప్ర॥ 93464 46079 [G-597338]

■సెప్టెంబరు 3న జరిగే ఒకే సం॥/2 1/2 సం॥ల లో B.Sc, B.Com, B.Tech, MBA, D.Ed (16-18), ఇంటర్, Xలను పాస్ గ్యారంటితో పొందుటకు 28-8-17లోగా సంప్ర॥ 93464 46079 [G-597457]

■పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. last date: 15-09-2017. కోర్సులు: Health Assistant, DMLT, DRGA, DANS Genious కాలేజీ, గుంటూరు☎9110352405 [G-617268]

■Inter/Degree one sitting Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 8184804474, 9573886603. [P-73]

COMPUTER



HOME TUTIONS

■మీ ఇంటి వద్దనే ట్యూషన్ చెప్పబడును. KG-10th(STATE/CBSE/ICSE) Inter (MPC/BiPC) NEET,IIT-JEE, BTech, Spoken English☎9290 9290 65 [G-617327]

TRAINING

■BHMS Management Seat in Karnataka Top Homeopathy College in Dharwad 15L pkg. Last 2 Seats. Ph 9642197334. [HA-3008]

REALESTATE



■CHపేట-నరసరావుపేటరోడ్డులో గోవిందపురం వద్ద గుడి, బడి ఇళ్ళ మధ్యన, తక్షణం ఇళ్ళు కట్టుకోగలిగిన ప్లాట్లు కలవు☎8885100666, 9391772345 [G-617320]

■అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617318]

■గుంటూరుసిటీ,గోరంట్లలోని,అంజలి, కల్పతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్ &జనచైతన్యప్లాట్లుఅ/కొసంప్ర॥ 97052 29529 [G-618132]

■గుంటూరు-చిలకలూరిపేటనేషనల్‌హైవేలో CRDAపరిధిలో, తుమ్మలపాలెంగ్రామంవద్ద 6నెలల సులభవాయిదాల పద్ధతిలో ప్లాట్లు కలవు. చ॥గ॥ 4500/- ☎9490342845 [G-617306]

■గుంటూరు,కాకాని, నంబూరు, కొప్పురావూరు, గోరంట్ల,నల్లపాడు వెంగళాయిపాలెం, తెనాలి, Hydలో అన్ని వెంచర్లలోని ప్లాట్స్, పొలాలు, స్పాట్‌రిజిస్ట్రేషన్‌తోకొనబడును.A1రియల్‌ఎస్టేట్, Regd188/05. 88858 85544, 98487 33955 [G-597455]

FLAT FOR SALE

■AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్లు భూమి పూజ ఆఫర్ క్రింద కేవలం రూ.14,00,000/- మాత్రమే. Cell : 81010 10168, 81010 10169 [G-48]

■గుంటూరు కృష్ణనగర్ 2/2 ఫ్లాట్ నెం-11 శ్రీ విష్ణుఅపార్ట్‌మెంట్ 2వఫ్లోర్ తూర్పుఫేసింగ్ 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం లేదు, నోబ్రోకర్స్☎9966881238 [G-597462]

■ఉండవల్లి సెంటర్‌లో (గ్రూప్ హౌస్ నందు) 2BHKఫ్లాట్స్Fully Furnishedఅందరికి అందుబాటుధరలోఅమ్మకమునకుకలవు. శ్రీ గాయత్రి కన్‌స్ట్రక్షన్స్☎8712245678, 7386449937 [G-617274]

■శ్యామలనగర్ 3వలైనులో బాలకుటీర్ దగ్గర దర్శన్ కన్‌స్ట్రక్షన్ వారు నిర్మించిన సాయి డ్రీమ్‌క్యాజిల్ అపార్ట్‌మెంట్‌నందు 2B/R ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్లుఅమ్మబడును. Ready to occupy☎9849398403, 9618662345 [G-609543]

■గుంటూరులోని నందివెలుగు రోడ్ గాంధీ నగర్ నందు సప్తగిరి హైట్స్ డీలక్స్ అపార్ట్‌మెంట్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2KBHK 100% వాస్తు గల ఫ్లాట్స్ అమ్మకం☎7013336293, 9440681457 [G-597320]

■నగరాలు 2BHK(1140) గోరంట్ల2BHK (1155, 1080) తూర్పు, పడమర ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో (గ్రౌండ్ వాటర్‌మంచినీరు)అమ్మబడును.శివ గంగ కన్‌స్ట్రక్షన్స్, గోరంట్ల, గుంటూరు ☎98488 25956, 9951326023, 9603446834 [G-597409]

■రూ.17లక్షలకేరాజధాని పరిధి గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్స్, 12 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. ☎9110371855 [G-597347]

■గుంటూరు-విజయవాడ హైవేలో కాజ దగ్గర పృథ్వీ డెవలపర్స్‌వారి అమృత టవర్స్ నందు సెమి /ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ కొన్ని స్పెషల్ ఆఫర్ రేట్‌తో అమ్మకమునకు కలవు. ☎9959243663 [G-309]

■గుంటూరు వసంతరాయపురం 1వలైను తారక హైట్స్ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్స్ 1500Sft గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉత్తరం/తూర్పు ఫేసింగ్‌తో అమ్మకానికి కలవు. సంప్ర॥ 9440347788 [G-66]

■2BHK Flats Ready for sale & Occupation at Sai Nagar, Dwarakanagar, Pedapalakaloor, Pedakakani by Satya Constructions. 93933 63145, 93933 63149 [G-861]

■లక్ష్మీపురం, 3వలైను, అశోక్‌నగర్, 4/1వ లైనులలో గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో ఒక ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్ అమ్మకమునకు కలవు. ✆ 94408 25066 [G-905]

HOUSE FOR SALE

■GNT అమరావతిరోడ్ నగరాలు, మునుస్వామి నగర్, 5వలైనులో 78 చ॥గ॥ స్థలంలో పడమర ఫేసింగ్ గల రేకుల ఇల్లు అమ్మకమునకు కలదు☎9573233363 [G-597447]

■పాతగుంటూరు సుద్దపల్లి డొంకరోడ్డు సీతారాముల కళ్యాణ మండపం ప్రక్కన గల 180చ॥గ॥లలోని డాబాఇల్లు అమ్మబడును☎8884549708, 9440632117 [G-597378]

■2B/R 1200చ॥అ॥ కొత్తగా నిర్మించిన సూపర్‌డీలక్స్ ఇల్లు ఉత్తరఫేస్, గుంటూరు రెడ్డిపాలెంరోడ్ వెంగళరావునగర్‌లో అమ్మబడును ☎9866210151, 9000747413 [G-597414]

■ కొండపల్లి RCM కాలనీలో డూప్లెక్స్ హౌస్ 3 బెడ్‌రూమ్స్ హోమ్ థియేటర్‌తో అమ్మకానికి గలదు. రేటు 40 లక్షలు. సంప్ర: 7569963706, 9014536633 [C-860764]

LAND FOR SALE

■కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

OLD BUILDING

■పాతబిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. 9703290782, 97004 42419 [G-617326]

PLOT FOR SALE

■గుంటూరు హౌసింగ్‌బోర్డులో మెయిన్‌రోడ్ నుండి 2వలైను తూర్పు, దక్షిణ కార్నర్ 199 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ ☎9985933438, 8074654055 [G-597465]

■అమూల్య హౌసింగ్ ప్రై.లి. వారి 8వవెంచర్ నందు వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో చగ.రూ.999మాత్రమే.స్పాట్‌రిజిస్ట్రేషన్/ఇన్‌స్టాల్‌మెంట్‌సౌకర్యం కలదు☎9052326338 [G-617329]

■60చ.గ.లు కేవలం రూ.65000మాత్రమే దోర్నాలలో.స్పాట్‌రిజిస్ట్రేషన్-50వేలు& ఇన్‌స్టాల్‌మెంట్స్ కలవు. సత్తెనపల్లిలో చ.గ. 3500 మాత్రమే☎9287643752 [G-617325]

■గుంటూరు, పేరేచర్ల జోసిల్ దగ్గర 40 అడుగుల రోడ్డు 800 చ॥గ॥ (200 × 4) తూర్పు, ఉత్తరం గల ప్లాట్లు అమ్మబడును. 50 అడుగుల॥ గల మంచినీటి బోరు కలదు. ☎98491 24857 [G-597289]

■ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా, వినుకొండ మునిసిపాలిటీలో గవర్నమెంట్ వారు నిర్ణయించినధరలకే. కేవలం చ.గ. రూ.999 మాత్రమే. త్వరపడండి. ☎7981213624 [G-617302]

■ఫ్లాష్ ఫ్లాష్ అందరికీ అందుబాటు ధరలలో అమరావతి రాజధాని దగ్గర్లో CRDA అప్రూవల్ ఫ్లాట్స్ కలవు. 50% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. ☎9704841555 [G-597442]

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-617312]

■శ్రీ శుభోదయ ఎస్టేట్స్ వారి GMC అప్రూవల్ ప్లాట్స్ 6 కి.మీ లోపు పూర్తి వాస్తుపరంగా 150, 200 చ॥గ॥ ఒక నెల కాలవ్యవధిలోపు పాత రేట్లకే అమ్మబడును. ✆ 93948 33394 [G-991]

■గుంటూరు శ్యామలానగర్ 6వలైను 104అ॥ వెడల్పు 67అ॥ లోతు పడమర ఫేసింగ్ సుమారు 780చ॥గ॥ ఖాళీ స్థలం అమ్మబడును/ డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. 98491 84848 [G-5020]

■అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

పొలము అమ్మబడును

■ప్రకాశంజిల్లా, పెద్దారవీడుదగ్గర, 20 ఎకరాలు పొలం - కరెంటు, బోరు, ఫెన్సింగ్ మరియు క్లియర్ టైటిల్‌తో ఉన్నది అమ్మబడును. వివరాలకు సంప్ర॥ ✆ 97048 54047 [O-595422]

SHOPS FOR SALE

■నరసరావుపేటలోని మార్కెట్ దగ్గరలో శ్రీ కృష్ణ చిత్రాలయ థియేటర్ ప్రక్కన గల షాపింగ్ మాల్ నందు జ్యూయలర్స్, రెడిమేడ్, షూ మార్ట్, సూపర్ బజార్, బేకరీలు మరియు ఇతర బిజినెస్ ఆఫీసులకు అనుకూలమైన షాపులు అమ్మకమునకు కలవు. మీ పెట్టుబడి నిరంతర ఆదాయం సంప్రదించండి. 9030363553 [G-609579]

RENT/ LEASE

■ New 3BHK flat No: 402 in Vaibhav Residency park road SVN Colony.Guntur for rent /lease Ph: 9293408520, 9866436860 [C-860761]

TOLET

■3BHK North Facing, Deluxe Flat with all aminities & car parking on 1st floor in Sama Happy Homes, JKC Road, Guntur ☎7981313240 [G-617321]

■GNT అమరావతిరోడ్ నగరాలు, ఠాగూర్ రైస్ మిల్ దగ్గర్లో 3BHK ఫ్లాట్, ఫుల్ ఫినిష్డ్, ఫ్లాట్‌నెం-101, అన్నిసౌకర్యలతో అద్దెకు కలదు ☎9441579149, 8184923074 [G-597446]

■RTCబస్టాండ్ఎదురుగుంటూరువారితోట 4వ లైనుఅపార్ట్‌మెంట్‌లో 3 చిన్న ఫ్యామిలీపోర్షన్‌లు 8ఎగ్జిక్యూటివ్ పోర్షన్‌లు అన్ని వసతులతో అద్దెకు కలవు ☎9703303267, 7207804944 [G-597335]

TO-LET COMMERCIAL

■గుంటూరు బ్రాడీపేట 6వలైను, 11వ క్రాస్‌రోడ్డు నందు గ్రౌండ్ ఫ్లోర్ తూర్పు మరియు ఉత్తరం ఫేసింగ్ 900చ॥అ॥ కోచింగ్ సెంటర్, రీడింగ్ రూమ్‌లకు గోడౌన్స్‌లకు అనువైనవి అద్దెకు కలవు. 9985037573 [G-618100]

■గుంటూరు జిన్నాటవర్ సెంటర్‌నందు కొత్తగా నిర్మించినఈస్ట్‌ఫేసింగ్‌బిల్డింగ్‌లోగ్రౌండ్ ఫ్లోర్-3 షాపులు 2వఫ్లోర్-4షాపులు సెల్లార్ పార్కింగ్ & అన్ని వసతులతో అద్దెకు ☎9032906790 [G-597332]

■బ్రాడీపేట 3/1 నందు, 160 Sft గల తూర్పు ఫేసింగ్ షాపు అద్దెకు కలదు. గోల్డ్, సిల్వర్, బెన్‌టెక్స్, 1 గ్రాము జ్యూయలరీ, ATM, మొబైల్ షాపులకు అనువైనది. ✆ 98485 53960, 7989953630. [B-599078]

SERVICES



ASTROLOGY



■ప్రముఖ న్యూమరాలజిస్ట్, జ్యోతిష్య నిపుణులు,గోల్డ్‌మెడలిస్ట్, అరవింద్ గారి అపాయింట్‌మెంట్‌కొరకు9347990099 అమరావతిరోడ్, గుంటూరు. [G-597427]

■మీఇల్లు చూసి అంతాకొలిచి వాస్తుమార్పులు చెప్పబడును.కొత్త ఇంటిప్లానులు100% గ్యారంటితో ఇవ్వబడును. వాస్తు ప్రకారం నిర్మించుకున్నట్లే అయితే గొప్ప అదృష్టం పొందగలరు. వాస్తుశాస్త్ర నిపుణులు ఎం. మున్నెయ్య. Ph: 96409 64570 [G-609525]

BUSINESS OFFER

■పేపర్‌ప్లేట్స్ తయారీరంగంలోఅభివృద్ధి చెందుతున్న మా కంపెనీ నందు పెట్టుబడులు పెట్టుటకు స్లీపింగ్ పార్ట్‌నర్స్ కావలెను. బైబ్యాక్ సౌకర్యంకలదు☎7901449773,9963195545 [G-597412]

■గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్‌లు కలవు. ముడి సరుకు మేమేఇస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లచెరువు, 7వలైను, గుంటూరు. ☎95056 88898 [G-597340]

■7సం॥ నుండి గుంటూరు అరండల్‌పేటలో విజయవంతంగా సాగుతున్న ఆరోగ్యసంస్థ నందు పెట్టుబడిపెట్టి అత్యధిక లాభం ప్రతినెల పొందే అవకాశం అగ్రిమెంట్ కలదు. సం॥98499 89951 [G-597441]

■శ్రీ వాసవి కుటీర పరిశ్రమ: తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతి బొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008 [B-1682]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

క్రొవ్వొత్తుల తయారీ

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ॥2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కొంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

BOREWELLS

■విజయ బోర్‌వెల్స్ 4 1/2, 6 1/2 బోర్లు సరసమైన ధరలకు వేయబడును. కొరిటపాడు ఆంధ్రాబ్యాంకు ప్రక్క లైనులో గుంటూరు. ఫోన్ః 98662 22717, 96422 93293 [G-618130]

FOR SALE

■గుంటూరు డొంకరోడ్ మెయిన్‌సెంటర్‌లో మంచిరన్నింగ్‌లో ఉన్న లేడిబ్యూటీపార్లర్ యథతథంగా (సామాగ్రితో) అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9391195176, 9700317933 [G-597454]

GOLD FINANCE

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

LOANS

■హౌసింగ్ లోన్స్, తనఖా లోన్స్ కావలసిన వారికి వెంటనే ఋణ సదుపాయం కల్పించబడును. సంప్రదించవలసిన ఫోన్ నెం. 99490 88429 [G-144]

MARRIAGE SERVICES

■శాంతి మ్యారేజ్‌సర్వీసెస్ : ఉచితముగా క్రైస్తవులకు 1వ, 2వ సంబంధాలు చూడబడును. సంప్ర॥ 94418 51255, 99850 37179 santhimarrageservices@gmail.com [G-597375]

■ఫ్రెండ్లీ మ్యాట్రీమోనీ : అన్ని కులముల వారికి వివాహసంబంధములు కుదర్చబడును. స్వాతి బాలాజీటవర్స్,HPగ్యాస్‌ఎదురు,రమేష్ హాస్పిటల్‌దగ్గర,రేపల్లె☎7993294995,7981789545 [G-597399]

వధువు కావలెను

■రెడ్డి:Age:28,5.6"Fairచదువుప్యారామెడికల్ ప్రవేట్ జాబ్ నెలకు 20 వేలు జీతం గల అందమైన వరుడుకి ఆర్థిక స్తోమత కలిగిన మంచి వధువు కావలెను(నోబ్రోకర్స్)☎7386743664 [G-617269]

■కాపు, 30, కెనరా బ్యాంక్ జాబ్, 50వేలు/ IDBI బ్యాంక్‌లో జాబ్ 50వేలు/ ట్రెజరీలో జాబ్ 35వేలు రజక SBIలో 25వేలు/సేల్స్ ట్యాక్స్‌లో 25వేలు, GMCలో 31వేలు. Ph: 81256 01892 [G-597379]

వరులు కావలెను

■యాదవ,M.Tech,లెక్చరర్/ముస్లీంGovtటీచర్స్, 30వేలు/కాపు B.Tech, SBI బ్యాంక్ 35వేలు/ కాపు B.Tech, సాఫ్ట్‌వేర్ 45వేలు/ ముస్లీం డైవర్సీ, ప్రొఫెసర్ జాబ్. Ph: 81256 01892 [G-597380]

PEST CONTROL

■చెదపురుగుల నివారణ 12సం॥ల గ్యారెంటీ. సంప్రదించగలరు. సదరన్ పెస్ట్‌కంట్రోల్,పట్నంబజార్,గుంటూరు. ☎9848131213, 9182967422 [G-617315]

■చెదపురుగుల నివారణ 10సం॥ల గ్యారంటి సంప్రదించండి, యూనివర్శల్ పెస్ట్ కంట్రోల్ GT రోడ్, గుంటూరు. 90305 09880, 97059 81969, 77021 27789 [G-618131]

TOURS & TRAVELS



■కావేరి పుష్కర యాత్ర కాణిపాకం, అరుణాచలం, శ్రీరంగం, మధురై, రామేశ్వరం, తంజావూరు, కంచి, తిరుచందూరు మొదలగు 15 యాత్రలు సం॥ కె.శ్రీనివాసరావు, నరసరావుపేట. 98855 97182 [G-609580]

■కావేరి పుష్కర యాత్రకు సెప్టెంబర్ 10 నుండి డైలి సర్వీసులు 12 సీటరు, 18సీటరు, 24 సీటరు A/c పుష్ బ్యాక్ సీట్లు గల మిని బస్సులు సప్లయ్ చేయబడును. 94402 40815, 95505 76777 [G-609589]

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 వారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

VASTHU

■RK వాస్తు విద్వాన్. వాస్తులో మంచి అనుభవం. మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తులోపం వలన కలిగే కష్టనష్టములు వాటి పరిష్కారం కొరకు ✆ 87905 74488 [B-442]

WANTED



■గుంటూరులోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును✆9848158191,7396676263 [G-617323]

■ప్రముఖ టెలికాం కంపెనీలో పనిచేయుటకు లేడిటెలీకాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ/పు)కావలెను.అ:10th,జీ:7000–10000+ ఇన్‌సెంటివ్స్✆9948552979,9912532235 [G-617324]

■జనరల్ ఇన్సురెన్స్ ఏజెన్సీ ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన 22–30 సం.ల లేడిటెలికాలర్స్ కావలెను. Qul:Inter/ Degree, Sal:7000-9000 ✆9848012729 [G-597466]

■గుంటూరు బ్రాడీపేట 3/1 లోని ప్రియదర్శిని హోమియోక్లినిక్ నందు పనిచేయుటకు 10th,ఇంటర్‌చదివినలేడి కంపౌండర్ కావలెను✆9440018368 [G-597464]

■ప్రముఖ Game Zone నందు పని చేయుటకు ఉత్సాహవంతమైన యువతీ /యువకులుకావలెను. No Exp. అ:డిగ్రీ జీ:6500–8000/– ✆7893811199 [G-597445]

■గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో గల ప్రముఖ లేడీస్ బ్యూటీక్లినిక్ నందు పని చేయుటకు బ్యూటిషియన్స్, హెల్పర్స్(లేడీస్ మాత్రమే) కావలెను ✆9295458759 [G-597444]

■అర్జంటుగా కావలెను.LTD కంపెనీలలో కం॥ ఆపరేటర్స్–10,సూ.వైజర్స్–15, రిసెప్షనిస్ట్–5, టెలికాలర్స్–25,మనీరికవరీ–10,అకౌంటెంట్స్ –5,ITIహెల్పర్స్–5.అ:7th-PG✆7993976590 [G-617328]

■Wanted femele computer operator, ANM, GNM, Nursing Staff & male compondars. Cont: Kothapet, Guntur✆9515184772, 8185935783 [G-617272]

■Wanted Lab Technicians, ANM GNM Nurses,Componders,Receptionist, Supervisor. Accomdation availabe. Cont: National Hospital, Narasimha swamy temple street, R.Agraharam,Guntur✆8686153555 [G-617271]

■Wanted Primary Lady Teacher (Local) & Administrative faculty. Viswa Janani School,6/1,Indira Nagar Colony Sangadi gunta,GNT✆9948187275 [G-617330]

■Urgently required experienced marketing executive for software development company.Good Salary + petrol + insentives ✆0863-2232277, 7989565851 [G-597463]

■Wanted Lady Tele Callers. Qualification : degree. Salary negotiable. Guntur. Contact : 8886109663, 9248884883 [G-617331]

■Urgently wanted data entry operators (10 days only). per day 225/-Rs. Time : 9AM to 6PM. Cont: 9505663631 [G-597467]

■AGM/RM/BM కావలెను. పి.జి., టూ వీలర్, బిజినెస్, అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్, రికవరీ డిపార్ట్‌మెంట్స్‌లో 10సం॥ అనుభవం. సం॥ ఇండస్ కమ్యూనికేషన్స్, 5/1, అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 98499 83695 [G-984]

■అన్నపూర్ణ మ్యారేజెస్ గుంటూరు హెడ్ ఆఫీసు & తెనాలి బ్రాంచి ఆఫీసు నందు టీమ్ లీడర్స్, బ్రాంచ్ ఇన్‌చార్జెస్‌గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. అర్హత: B.Tech/MBA, Age: 25పైన. అరండల్‌పేట, 7వలైను, గుంటూరు. 96406 33359 [G-290]

■రిసెప్షనిస్ట్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Inter above, KWIKKO Digital Pvt Ltd., 3/18, Brodipet, Guntur. 7997677444, 9293324487 [G-5024]

■గుంటూరు 4/11 బ్రాడీపేట లక్ష్మీ స్టీల్ అండ్ హోమ్ అప్లైన్సెస్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ అండ్ బాయ్స్ కావలెను. 90305 19825 [G-420]

■గుంటూరు నగరంలోని అమరావతిరోడ్డులో గల ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM నర్సులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 8801523999, 9390736509 [G-291]

■26సం॥ అనుభవంతో 4000 రకాల ప్రొడక్ట్స్ కలిగిన కంపెనీకి పంచాయితీల వారీగా డీలర్స్ కావలెను. 70754 32466 [G-421]

■అమెరికా వెళ్ళడానికి వీసా కలిగిన 1సం॥ బాబును పెంచడానికి ఇంటి పని, వంట పని చేయడానికి వంటమనిషి కావలెను. సంప్రదించండి. 9959777817 [G-609590]

■తెనాలిలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను.8గం॥డ్యూటీ,12గం॥డ్యూటీ వసతి భోజనం +ఆకర్షణీయమైన జీతం. Cont: శ్రీచంద్ర సెక్యూరిటీ సర్వీస్, తెనాలి. 9618485329, 8978904279 [G-617273]

■గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు B.Sc, GNM నర్సులు, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. 8099658999, 9640511072 [G-617275]

■ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థలో పని చేయుటకు వయస్సు 35సం॥వారు కావలెను. జీతం: 10వేలు, భోజనం + వసతి కల్పించబడును. 91004 54161 [G-549335]

■రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులకు P/F కార్పొరేట్‌కంపెనీలో ఉద్యోగ అవకాశం. వ:25–75సం॥,అ:ఇంటర్–PG జీతం+ కమీషన్.✆9848647051 [G-597416]

■Wanted Receptionist with computer work ANM,GNM,StaffNurses&PROwithdegreefor Kishore diabetic sugar specialiaty hospital, kothapet, Gnt✆7799200404,9440794153 [G-597432]

■Wanted Girls aged 18-24Y to work as sales girls in UTTAM Jewellers. Q:10th-Degree. Fruit market, Main road, Guntur ✆97003 11201 [G-597437]

■Wanted Teachers (F) for UKG classes, Drawing Teacher. The Childrens School, Sangadigunta, Guntur. Cont : ✆7032900575 [G-597433]

■Wanted Experienced LAB Technicians and ANM, GNM, Nursing Staff. Kanumuri Hospitals, Kothapet, Guntur. 95055 52361 [G-1008]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597439]

■ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT or B.Sc MLT) కావలెను. శ్రీ సిద్దార్థ హాస్పిటల్, ఓల్డ్ క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూరు ✆9440128453 [G-597350]

■అభినందన ఎవెన్యూస్(P)Ltd నందు SO, DO, DMగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. జీతం+కమీషన్‌తో అధిక ఆదాయం.ఇంటర్వ్యూ:2-9-17.లక్ష్మీపురం, మెయిన్ రోడ్, HDFC బ్యాంక్ ఎదురు. సం॥ 93476 75141 [G-609705]

■తెనాలిలోని ప్రముఖ క్రాంతి డిజిటల్ స్టూడియో లో పనిచేయుటకు ఫొటోషాప్, వర్క్ అనుభవం గల యువతీ, యువకులు కావలెను. బెరాకా చర్చి ఎదురు, ఐతానగర్–సం॥ 90320 45996 [G-609706]

■హోమ్‌క్లీనింగ్ సర్వీస్ నందు పనిచేయుటకు 18–25సం.లోగల యువకులు కావలెను. జీతం: 6500/–OT కలదు. అ:10th ఆపై. లోకల్ వారికి ప్రాధాన్యత ✆8328164530,9492308562 [G-597460]

■గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు యువతీ, యువకులు, గృహిణులు, రిటైర్డ్ అయినవారు మరియు ఔత్సాహికులు కావలెను.జీతం:10వేలు ✆7981213624 [G-617301]

■గుంటూరు అమరావతిరోడ్‌లోనిప్రముఖ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ గరల్స్ బ్యూటీషియన్స్ & లేడి టైలర్స్ కావలెను✆8142977774,8142977768 [G-617310]

■తెనాలి సాయిదుర్గ ఎలక్ట్రీకల్ షాపు నందు పనిచేయుటకు అనుభవంకల్గిన లేడి కంప్యూటర్ ఆపరేటర్ మరియు చదువుతో సంబంధం లేని గుమాస్తా కావలెను✆9963396736 [G-597260]

■మెహర్ టెక్నాలజీస్ నందు పనిచేయటకు కంప్యూటర్ అనుభవంగల లేడిరిసెప్షనిస్ట్, టెక్నికల్ స్టాఫ్ పురుషులు కావలెను. జీతం:6000–9000గుంటూరు.✆8885691188,9963766105 [G-617263]

■Wanted Music Teacher (Full time/Part time) in English medium school near Mangalagiri. Attractive salary. ✆9866157690, 8498033031 [G-617264]

■ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి కలిగిన యువతీ/యువకులు కావలెను. జీతం: 8000–10000/–వరకు TA+ ఇన్‌సెంటివ్స్ గుంటూరు. 70979 72927, 97041 52007 [G-597292]

■ప్రముఖ ఆయిల్ షాప్ నందు గుమస్తాలు, ఆఫీస్ బాయ్, ముఠావాళ్ళు మరియు ఇన్‌కమ్ టాక్స్, సేల్ టాక్స్, GST నందు అనుభవం గల అకౌంటెంట్, బ్యాడ్జ్ లైసెన్స్ గల గూడ్స్ అప్పీ ఆటో డ్రైవర్ & ఇంట్లో వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. 98480 58158 [G-1900]

■గుంటూరులోని ప్రముఖ PSR డిజిటల్ నందు పనిచేయుటకు డిజైనర్, Office Boy (Male), లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సం: 93979 73322, 98482 33854 [G-48]

■బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు పార్ట్ టైం, ఫుల్ టైం సప్లయర్స్, లిక్కర్‌బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వసతి+ భోజన సౌకర్యం కలదు. సంప్ర: 7032784260 [G-139]

■మా నూతన శాఖలో 36(స్త్రీ/పు) ఉద్యోగాలు జీ:9500/–+బోనస్+ఫ్రీ రూమ్. అ:10–డిగ్రీ(పాస్/ఫె) 32సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్స్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. 90147 67709 [G-12276]

■కనీసం 10,000 జాబ్ కోసం ఎదురు చూస్తున్నారా! Grow సంస్థ ద్వారా ప్రముఖ కంపెనిలో ఉద్యోగ అవకాశాలు కలవు. సంప్ర॥ 78932 48811, 73375 66650 [G-287]

■AP రాజధానియైన గుంటూరులో ప్రముఖ కంపెనిలో పనిచేయుటకు యువకులు కావలెను. SC, STలకు డైరెక్ట్ జాయినింగ్ రూం ఫ్రీ+ఫీజు లేదు. సంపాదన 8–10వేలు. Ph: 95535 67832 [G-288]

■రైతు బిడ్డలకు శుభవార్త! మీ ఊరిలోనే ఉంటూ WHO సర్టిఫైడ్ ఆర్గానిక్స్ గ్రోత్ బూస్టర్స్‌కి ప్రమోటర్స్ కావలెను. వ్యవసాయ ప్రావిణ్యత కల్గిఉండాలి.జీతం8000/–ఆపైన+TA+DA 9491214492 [G-336]

■DCA, DTP, టాలీ, 'C' జావా, ఒరాకిల్, నెట్ చెప్పుటకు కంప్యూటర్ ఫ్యాకల్టీస్ కావలెను. కొత్త వారికి (లేడీస్) ఫ్రీగా ట్రైనింగ్ ఇచ్చి అపాయింట్ చేయబడును.స్ఫూర్తిఅకాడమి, గుంటూరు. 73967 09177 [G-274]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం, విజయవాడలో వృద్ధులు, మంచాన వున్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/మగ వారు కావలెను. మంచి జీతం + భోజనం. ✆ 95420 47788, 96032 03355 [B-560]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్త రికార్డ్స్ వ్రాసి నందుకు వారం, వారం అధిక ఆదాయం పొందండి. ✆ 70320 47644. [T-2264]

■బెడ్‌సైడ్ అటెండర్స్/ఆయాలు-జీ : 7 వేలు, కుక్స్-భార్యభర్తలు/ఇద్దరు ఆడవాళ్ళుగాని జీ : 6 వేలు, నర్సు-1 జీ : 8 వేలు. అందరికీ ఫుడ్, అకామిడేషన్, M.V.P. కాలనీ ఓల్డేజ్ హోమ్ ఫోన్ : 92463 73968/70135 17158 [V- 596900]

■ Foton Decors (విజయవాడ) సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (F) కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 93464 19999 [B-93]

■ గుంటూరు జిల్లా దాచేపల్లి ఏరియాలో ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో గార్డ్‌లుగా పనిచేయుటకు డ్రైవర్లు, కం॥ఆ॥ కావలెను. వ॥ 25–40లోపు. ✆ 83746 14105 [B-599196]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు నర్సరావుపేటలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-591]

■ వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040–66207272 [H-693227]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97058 28797, 97034 67843, 97030 13015,92904 02000

☞ రీజినల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 97018 34262 ✤ పిడుగురాళ్ల - 9010001840✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9505507638 ✤ మంగళగిరి - 99122 20356

ఖాళీ బిందెలతో నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

అమరావతి : తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ధరణికోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో పెద్దసంఖ్యలో ముస్లిం, మత్స్యకార మహిళలు ఖాళీ బిందెలు పట్టుకుని రోడ్డుకు అడ్డంగా కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యపై గ్రామ పంచాయతీ, మండల, జిల్లా అధికారులకు, చివరకు వెలగపూడి సెక్రటేరియెట్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా రెండు, మూడు రోజులకు ఒకసారి తాగునీటి కుళాయిల ద్వారా నీరు సరఫరా చేసి చేతులు దులుపుకొంటున్నారన్నారు. అదేమని అడిగితే సాకులు చెబుతున్నారన్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించాలని కోరుతూ నిరసన చేపట్టినట్లు చెప్పారు.

మార్కులు తక్కువొచ్చాయని విద్యార్థి ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్ : పరీక్షల్లో మార్కులు తక్కువొచ్చాయనే ఆవేదనతో బీఫార్మసీ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌హెచ్‌ఓ బాలమురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక క్రిస్టియన్ పేటకు చెందిన హెడ్ కానిస్టేబుల్ మోహనరావు రెండో కుమారుడు ఎం.ప్రియతమ్ ఓ ప్రైవేటు కళాశాలలో బీ ఫార్మసీ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. మూడో సంవత్సరంలో మార్కులు తక్కువగా రాగా, ఈ ఏడాది చదువులో రాణించలేకపోతున్నాడు. నాలుగేళ్ల కోర్సులో పూర్తిస్థాయిలో మార్కులు సాధించకపోతే ఉద్యోగం కూడా రాదని మానసికంగా కృంగిపోయాడు. శనివారం సాయంత్రం తన గదిలోకి తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పాత గుంటూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కుమారుడి మృతిని తట్టుకోలేక తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

రేపు సర్పంచ్‌ల సంఘ సమావేశం

గుంటూరు వెస్ట్ : సర్పంచ్‌ల సంఘ జిల్లా సర్వసభ్య సమావేశం ఈ నెల 28న నిర్వహించనున్నట్లు అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు స్థానిక సీతానగరంలోని సంఘ కార్యాలయంలో సమావేశం ప్రారంభమౌతుందని పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా గౌరవ వేతనం విడుదల చేయకపోవడం, 14వ ఆర్థిక సంఘం నిధుల సహాయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, సీఆర్‌డీఏ పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చిస్తామని వివరించారు. జిల్లాలోని సర్పంచ్‌లందరూ హాజరుకావాలని కోరారు.

అక్టోబర్ 6 నుంచి విజయనగరంలో
ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

గుంటూరు రూరల్ : గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం, చెన్నైకి చెందిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ అండర్ హెడ్ క్వార్టర్స్ రిక్రూట్ జోన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6వ తేదీ నుంచి 17 వరకూ ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గుంటూరు రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ ఎస్.వి.కరాండె శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో సోల్జర్ నర్శింగ్ అసిస్టెంట్, సోల్జర్ క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్, సోల్జర్ ట్రేడ్‌మెన్ కేటగిరీలకు ఈ రిక్రూట్ మెంట్‌ను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీసు పరిధిలోని గుంటూరు, వైఎస్సార్, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు చెందిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ నుంచి సెప్టెంబర్ 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు www. joinindianarmy. nic. in వెబ్‌సైట్‌ను చూడాలని తెలిపారు. సెప్టెంబర్ 20వ తేదీ తర్వాత ఆన్‌లైన్ నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అడ్మిట్ కార్డులు జారీ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఆర్మీ రిక్రూట్ మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు www. ap.nic.in వెబ్ సైట్‌లో సంప్రదించాలని కోరారు.

14

Portal Updates:
www.sakshieducation.com
➔ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
➔ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
➔ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
గుంటూరు | ఆదివారం |
ఆగస్టు | 27 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam

జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహావీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జెడ్పీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్-1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్-2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:
7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు-ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు

1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు - వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.



2. **సమితులు:** సమితులు-రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు-రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు-సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు-సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.

ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

గుంటూరు | ఆదివారం | ఆగస్టు | 27 | 2017 సాక్షి

ఆర్‌ఎంపీలకు ఇచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలి

ఐఎంఏ నేతలు

గుంటూరు మెడికల్ : ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ నాగళ్ళ కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు ఐఎంఏ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు నిస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని ఐఎంఏ ముక్తకంఠంగా ఖండిస్తుందని తెలిపారు. దానిని తాము ఏమాత్రం ఆమోదించమని స్పష్టం చేశారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఎంబీబీఎస్, అంతకంటే పై అర్హత ఉన్నవారు మాత్రమే అల్లోపతి మందులు రాయాలని చెప్పారు. ప్రభుత్వం ఆశ, ఏఎన్‌ఎంలకు శిక్షణ ఇచ్చి వారిని వైద్య సేవలకు వినియోగించుకోవాలని, అప్పుడే శిక్షణ ఇచ్చేందుకు తాము ముందుకు వస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆర్‌ఎంపీలకు ఇచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఈదర కృష్ణమూర్తి, సెక్రటరీ డాక్టర్ ఆవుల శ్రీనివాస్, జాయింట్‌సెక్రటరీ డాక్టర్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యార్లగడ్డ సుబ్బరాయుడు, డాక్టర్ నందకిషోర్, డాక్టర్ విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్, లే అవుట్ నిబంధనలు ముందే చెప్పండి

సర్వేయర్లు, ఆర్కిటెక్ట్‌లకు సీఆర్‌డీఏ అధికారి సూచన

విజయవాడ : బిల్డింగ్, లే అవుట్ల ప్లాన్ల కోసం వచ్చే వారికి ముందే నిబంధనలన్నీ చెప్పాలని సీఆర్‌డీఏ ప్లానింగ్ డైరెక్టర్ వి.రాముడు సర్వేయర్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లకు సూచించారు. సీఆర్‌డీఏ పరిధిలో అనధికారిక నిర్మాణాలు, లేఅవుట్లు పెరిగిపోతున్న నేపథ్యంలో శనివారం వారితో విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సడ్ సర్వేయర్లు నిబంధనలన్నీ కచ్చితంగా తెలుసుకుని ఉండాలని చెప్పారు. ఎవరైనా అనుమతుల కోసం వచ్చినప్పుడు వాటిని వివరించాలని తెలిపారు. అప్పుడు లేఅవుట్లు, నిర్మాణాల్లో ఎటువంటి అక్రమాలు జరిగే అవకాశం ఉండదన్నారు. రోడ్ల వెడల్పు, ఖాళీ స్థలాలు, పార్కింగ్ ప్రదేశాలపై సర్వేయర్లు పలు అనుమానాలు లేవనెత్తగా రాముడు వాటికి సమాధానమిచ్చారు. నిబంధనల ఉల్లంఘన జరక్కుండా ముందే చూసుకోవడం వల్ల తర్వాత న్యాయపరమైన ఇబ్బందుల్లో చిక్కుకోకుండా ఉండొచ్చని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ప్లాన్లు తీసుకువచ్చినా మూడేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో అనుమతులిచ్చే విధానంపై కొందరు అభ్యంతరం చెప్పగా ప్రజలు కార్యాలయం చుట్టూ తిరక్కుండా, ఎవరి వల్లా ఇబ్బంది పడకుండా ఉండేందుకే ఈ విధానాన్ని ప్రవేశపెట్టారని, దాన్ని అందరూ పాటించాలని వివరించారు. అనంతరం ఓపెన్ ఫోరంలో 20 దరఖాస్తులు రాగా అన్నింటినీ పరిశీలించి వెంటనే అనుమతులిచ్చినట్లు చెప్పారు.

యూనివర్సిటీలో యూజీసీ బృందం పరిశీలన

ఏఎన్‌యూ: ముగ్గురు సభ్యుల యూజీసీ బృందం శనివారం ఏఎన్‌యూని సందర్శించింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఎంహెచ్‌ఆర్‌డీ దేశ వ్యాప్తంగా యూనివర్సిటీల్లో అమలవుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అధ్యయనానికి యూజీసీ నిపుణులతో బృందాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా యూజీసీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, భారతీయ విద్యాపీఠ్ (పూణే)కి చెందిన రాజారాం, తెలంగాణ రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంట్ డైరెక్టర్ స్వామి ఏఎన్‌యూని సందర్శించారు. ఏఎన్‌యూ ఆర్ట్స్, కామర్స్, లా, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలతోపాటు యూనివర్సిటీలోని పరిపాలన, కార్యనిర్వహణ కార్యాలయాలను సందర్శించారు. ఆయా విభాగాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం అంశాలను పరిశీలించారు. అన్ని అంశాలతో కమిటీ నెలరోజుల్లో ఎంహెచ్‌ఆర్డీకి నివేదిక సమర్పించనుంది. నివేదిక ఆధారంగా ఎంహెచ్‌ఆర్డీ యూనివర్సిటీకి ర్యాంకు ఇస్తుంది. కమిటీ వెంట వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ ఉన్నారు.

గవర్నర్ నరసింహన్‌కు అర్బన్ ఎస్పీ స్వాగతం



గుంటూరు ఈస్ట్ : మంగళగిరిలోని లక్ష్మీ నరసింహస్వామిని సందర్శించేందుకు వచ్చిన ఉభయరాష్ట్రాల గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్‌ను శనివారం అర్బన్ ఎస్పీ విజయరావు మంగళగిరిలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి పౌరసన్మానాన్ని పురస్కరించుకుని సచివాలయం వెలగపూడి మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లను అర్బన్ ఎస్పీ సి.హెచ్.విజయరావు శనివారం పర్యవేక్షించారు.

వస్త్రలత జాగాలో పోలీసుల పాగా

జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఇంటికి కూత వేటు దూరంలో ఉన్న వస్త్రలత కాలనీకి చెందిన 2,300 గజాల స్థలాన్ని పోలీస్‌శాఖకు గొల్లపూడి పంచాయతీ కట్టబెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు రూ.11.50 కోట్ల విలువైన స్థలం కాలనీ అవసరాలకు వినియోగించకుండా పోలీసుశాఖకు బదలాయించడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి దేవినేని తక్షణం జోక్యం చేసుకుని తమ స్థలం తమ అవసరాలకే ఉపయోగించేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జాతీయ రహదారి పక్కనే ఉన్న వస్త్రలత స్థలంలో పోలీస్‌శాఖ మట్టితోలిన దృశ్యం



- వస్త్రలత కాలనీ స్థలం పోలీస్‌శాఖకు కట్టబెట్టిన గొల్లపూడి పంచాయతీ
- రూ.11.50 కోట్ల విలువైన స్థలంలో మోడల్ స్టేషన్ నిర్మాణానికి సన్నద్ధం
- కాలనీ అవసరాలకే వినియోగించాలని స్థానికుల డిమాండ్
- మంత్రి దేవినేని ఉమా నియోజకవర్గంలో రగడ

సాక్షి, విజయవాడ :

విజయవాడ రూరల్ గొల్లపూడిలో 9.47 ఎకరాల్లో వస్త్రలత కాలనీ ఉంది. ఇక్కడ అందరూ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలే. ఈ కాలనీ ఏర్పడినప్పుడు జాతీయ రహదారి పక్కనే ఉన్న 2,300 గజాల స్థలాన్ని ఉడాకు కాలనీ వాసులు ఇచ్చారు. అప్పటి నుంచి ఈ స్థలాన్ని మెరక చేసి ఇందులో కమ్యూనిటీ హాల్, పార్కు, హెల్త్ సెంటర్, ఆలయం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ స్థలం విలువ సుమారు రూ.11.50 కోట్ల వరకు ఉంటుంది. అయితే ఇటీవల ఈ స్థలాన్ని గొల్లపూడి పంచాయతీ పోలీస్‌శాఖకు ఇచ్చింది. 'పోలీస్ కమిషనర్ కోరిక మేరకు మొత్తం స్థలాన్ని పోలీస్‌శాఖకు ఇస్తున్నట్లు ' తీర్మానం చేసింది. ఈ స్థలం బదలాయించే విషయంపై కనీసం కాలనీ వాసులతో చర్చించలేదు. అలాగే ఉడా నుంచి కాకుండా గొల్లపూడి గ్రామ పంచాయతీ తీర్మానంతో దీన్ని బదిలీ చేశారు.

మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణం..

ఇక్కడ మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు పోలీస్ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. దీంతో స్థానికులు దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాసులకు ఉపయోగపడే కార్యక్రమానికి కాకుండా పోలీస్ స్టేషన్‌కు స్థలాన్ని కేటాయించడం సరికాదని చెబుతున్నారు. స్థలంలో తమ అవసరాలకు కనీసం ఒక్క గజం కూడా ఉపయోగించకుండా పోలీస్‌శాఖకు ఇవ్వడంపై ఆందోళన చెందుతున్నారు.

కాలనీలో సౌకర్యాలు నిల్..

వస్త్రలత కాలనీ సొసైటీ 1977లో ఏర్పడింది. 1983లో ఈ స్థలంలో 219 ప్లాట్లు వేసి కాలనీ వాసులకు ఇచ్చారు. ప్రస్తుతం ఇక్కడ 110 ఇళ్లలో సుమారు 1000 మంది పైగా జీవనం సాగిస్తున్నారు. అయినా కాలనీలో కనీస వసతులు కరువయ్యాయి. రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతాయో పంచాయతీ వారికే తెలియదు. నదీ తీరంలో ఉన్నా తాగునీటికి ఎప్పుడూ కటకటే. ఇక రాత్రులు పాములు, విషపురుగులు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇక్కడ ఉన్న పంట కాల్వలో నీరు ఎప్పుడూ నిల్వ ఉండటంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. వీటితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పట్టించుకోని మంత్రి ఉమా..

స్థానికులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా.. ఈ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఇప్పుడు మాత్రం కాలనీకి చెందిన స్థలాన్ని పోలీసులకు ఇచ్చేశారు. ఇప్పటికైనా మంత్రి ఉమా జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోతే న్యాయ పోరాటం చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేస్తున్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి

- ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు
- ప్రత్తిపాడులో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి గిత్తల బండ లాగుడు పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు, చిత్రంలో ప్రజాప్రతినిధులు తదితరులు




పోటీల్లో బండలాగుతున్న ఒంగోలు జాతి గిత్తలు


ప్రత్తిపాడు : పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు అన్నారు. ప్రత్తిపాడులో శుక్రవారం నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి గిత్తల బండలాగుడు ప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక పెట్రోలు బంకు సమీపంలోని కాకాని వెంకట్రామయ్య క్రీడాప్రాంగణంలో ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీల్లో తొలిరోజు రెండు పళ్ల విభాగంలో గుంటూరు, ప్రకాశం, వైఎస్‌ఆర్ జిల్లాకు చెందిన 15 జతలు పోటీల్లో పాల్గొన్నాయి. శుక్రవారం పోటీలను ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించారు.


రెండు పళ్ల విభాగంలో విజేతలు..

శుక్రవారం రెండు పళ్ల విభాగంలో విజేతల వివరాలను కమిటీ సభ్యులు శనివారం ప్రకటించారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి గిత్తలు 3,612.1 అడుగులు లాగి ప్రథమ స్థానంలో, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం గోవింద్‌రెడ్డి గిత్తలు 3,600 అడుగులు లాగి ద్వితీయ స్థానం, అదే గ్రామానికి చెందిన నుసుం బైపురెడ్డి గిత్తలు 3,557.8 అడుగులు లాగి తృతీయ స్థానం, గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కనగాల అచ్చియ్య జత 3,365 అడుగులు లాగి నాల్గో స్థానం, ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం గంగన్నపాలెం గ్రామానికి చెందిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వరమ్మ జత 3,332.5 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి. వైఎస్సార్ జిల్లా కడప రూరల్ మండలం అలంకానిపల్లె గ్రామానికి చెందిన రెడ్డిచెర్ల వెంకటరామిరెడ్డి జత 3,300 అడుగులు లాగి ఆరో స్థానం, గుంటూరు జిల్లా నరసరావుపేట అగ్రహారానికి చెందిన చందోలు కోటేశ్వరరావు జత 3,076.8 అడుగులు లాగి ఏడో స్థానం, గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వల్లభరావుపాలేనికి చెందిన కొండబోలు ఫణికుమార్ (ఒకగిత్త), ప్రకాశం జిల్లా పర్చూరు మండలం అడుసుమల్లి గ్రామానికి చెందిన నాయుడు నవరత్నం (ఒక గిత్త)ల జోడి 3,032 అడుగులు లాగి ఎనిమిదో స్థానం, గుంటూరు జిల్లా కొల్లిపర మండలం కొల్లిపర గ్రామానికి చెందిన గుదిబండి మణికంఠారెడ్డికి చెందిన గిత్తలు 3,000 అడుగులు లాగి తొమ్మిదో స్థానం, గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన మేకల శోభారాణికి చెందిన గిత్తలు 2,982 అడుగులు లాగి పదో స్థానం సాధించాయి. వీరికి బహుమతులు అందజేశారు. పోటీలకు వ్యాఖ్యాతలుగా నూతలపాటి సుబ్బారావు, సూరపేని రాధాకృష్ణమూర్తి, దుర్గి శ్రీనివాసరావులు వ్యవహరించారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నానా్న చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b




దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



ఇళ్ల తొలగింపులో ఉద్రిక్తత


ఇళ్లను తొలగిస్తున్న పొక్లెయిన్


పొక్లెయిన్ పనులను అడ్డుకుంటున్న లెనిన్‌నగర్ వాసులు

- ఇళ్లు కూల్చేస్తామంటూ పొక్లెయిన్‌తో హల్‌చల్
- ఇళ్ల మధ్య ఉన్న పునాదుల తొలగింపు
- ఆందోళన చెందుతున్న నిరుపేదలు

పిడుగురాళ్ల: ''కొత్తగా కట్టించే అపార్టుమెంట్లు మా కొద్దు. మా ఇళ్లు కూలకుండా ఉంటే అంతే చాలు'' అంటూ లెనిన్‌నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని లెనిన్ నగర్‌లో 29వ వార్డులో ఇళ్లు కూల్చేస్తామంటూ పొక్లెయిన్ రావడంతో స్థానికులందరూ ఒక్కసారిగా వ్యతిరేకించారు. పొక్లెయిన్ పనులను అడ్డుకున్నారు. సుమారు 16.50 ఎకరాల్లో జీ+3 అపార్టుమెంట్లు నిర్మించేందుకు టీడీపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అయితే ఇక్కడ నివసిస్తున్న ఇళ్లను తొలగించి ఇళ్లు నిర్మిస్తామనడంతో స్థానిక నిరుపేదలు ఆవేదన చెందుతున్నారు. కూలీనాలి చేసుకుని నిర్మించుకున్న గృహాలను పడగొట్టి తమకు ఎప్పుడో అపార్టుమెంట్లు కట్టించి ఇస్తామనడం దుర్మార్గమని బాధితులు వాపోతున్నారు.

కక్ష్య సాధింపు చర్యల్లో భాగమే

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని, అందుకే ఇళ్లను కూల్చేస్తున్నామంటూ కౌన్సిలర్ బహిరంగంగానే చెబు తున్నారని నిరుపేదలు తెలిపారు. తమపై కక్ష్యసాధించేందుకు ఇళ్లు కూలుస్తున్నారని వాపోయారు. ఇళ్లు కట్టించి ఇవ్వాలనుకుంటే గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, జంగా కృష్ణమూర్తి హయాంలో ఇందిరమ్మ కాలనీలో ప్లాట్లు కేటాయించి ఇళ్లను నిర్మించి ఇచ్చారు. అక్కడ సమస్యలు లేకుండా అందించారు. ఇప్పుడు ఉన్న ఇళ్లను కూల్చేసి అపార్టుమెంట్లు నిర్మించడం ఏమిటం టూ కాలనీ నిరుపేదలు నివ్వెరపోతున్నారు.తమ ఇళ్లు తొలగించి అపార్టుమెంట్లు నిర్మిస్తామంటే తాము ప్రాణత్యాగానికైనా సిద్ధమని స్థానికులు స్పష్టం చేశారు.

ఇళ్లు కూల్చడానికి అంగీకరించం



మా ఇళ్లు తొలగించాలంటే ముందుగా మా ప్రాణాలు తీసి మా ఇళ్లు తొలగించండి. ఇల్లు కూల్చడానికి పొక్లెయిన్‌తో మా ఇంటి మీదకు వచ్చారు. అడ్డుకోవడంతో ఇంటి పక్క స్థలంలో బేస్‌మట్టంలో ఉన్న రాళ్లను తొలగించారు. ప్రభుత్వమే న్యాయం చేయాలి.

– షేక్ ఖాసీంబీ,లెనిన్‌నగర్ బాధితురాలు

భయబ్రాంతులకు గురిచేస్తున్నారు



మీరు ఓటు టీడీపీకి వేయలేదు. వైఎస్సార్ సీపీకి వేశారు. అందుకే మీ ఇళ్లు తొలగిస్తున్నామంటూ కౌన్సిలర్ చిన్నా మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మా జీవితాలకు అండ లేకుండా పోయింది.

– షేక్ ఖాసీంసైదా, లెనిన్‌నగర్, బాధితుడు

చెప్పేదొకటి..చేసేదొకటి



మొదటగా ఖాళీ స్థలాల్లో మాత్రమే జీ+3 అపార్టుమెంట్లు నిర్మిస్తామని చెప్పారు. ఇప్పుడు ఏకంగా పొక్లెయిన్‌తో ఇళ్లను కూల్చేందుకు వచ్చారు. చెప్పేదొకటి, చేసేదొకటిలా ఉంది. ఇప్పటికిప్పుడు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లాలంటే మేము ఎక్కడికి పోవాలి. మా ప్రాంతంలో సుమారు 600 గృహాలు ఉన్నాయి. వాటన్నింటిని కూల్చివేస్తామంటూ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మా గృహాల జోలికి రావొద్దు.

– బైరగాని వెంకయ్య

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలి

డీఐ షేక్ ఎండీ ఖాసీం


డీఐలు ఖాసీం, మెహతాబ్ ఆలంను సత్కరిస్తున్న ఉర్దూ ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో ఉర్దూ భాషాభివృద్ధికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఉర్దూ పాఠశాలల గుంటూరు రేంజ్ ఉప తనిఖీ అధికారి షేక్ ఎండీ ఖాసీం పేర్కొన్నారు. చౌత్రా సెంటర్‌లోని గుంటూరు రేంజ్ కార్యాలయంలో జరిగిన ఉర్దూ భాషా పండిట్‌ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉర్దూ భాషను పటిష్టంగా బోధించాలని సూచించారు. బాపట్ల డీఐ మెహతాబ్ ఆలం మాట్లాడుతూ డీఈవో పూల్‌లో ఉన్న ఉర్దూ లాంగ్వేజ్ పండిట్‌లను అవసరమైన పాఠశాలల్లో సర్దుబాటు చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉర్దూ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు డీఐలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మహమూద్, నాయకులు రబ్బాని, అబ్దుల్లా, జాకీర్, దాదాబాషా, జుబేదా, ఎంటీఏ నాయకులు పాల్గొన్నారు.

ఓబీసీలకు మేలు చేసిన మహనీయుడు మండల్


మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు

నిజాంపట్నం: దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు మేలుచేసిన మహనీయుడు బీసీ మండల్ చిరస్మరణీయుడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర రావు అన్నారు. బీసీ మండల్ జయంతి వేడుకలను మండలంలోని బొర్రావారిపాలెంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కేసన శంకరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బీహార్‌లోని మాథేపూర్ గ్రామంలో జన్మించిన మండల్ జిల్లా మేజిస్ట్రేట్‌గా, బీహార్ శాసనసభ సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా పలు కీలక పదవులను అధిరోహించారన్నారు. మండల కమిషన్ చేసిన 40 సూచనలు అమలుచేస్తే ప్రధాని మోదీ ఓబీసీలకు పూర్తి న్యాయం చేసిన వారవుతారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ నాయకులు బొర్రా గుడారంకయ్య, కారంకి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరానగర్ బాధితులకు ఎమ్మార్పీఎస్ పరామర్శ

వినుకొండ టౌన్: ఇందిరానగర్ బాధితులకు ప్రభుత్వ సహాయాన్ని వెంటనే అందజేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మార్పీఎస్ నాయకుల బృందం బాధితులను పరామర్శించారు. అగ్రవర్ణాల మాదిరి బీసీలు దళితులపై దాడులు దిగడం సరైంది కాదన్నారు. ఈ చర్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విజయకుమార్, మాధవరావు కె. కోటేశ్వరరావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

తొలగింపు చెల్లదంటూ హైకోర్టు ఆదేశాలు

ముప్పాళ్ల: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విధుల నుంచి తొలగించిన షిఫ్ట్‌ఆపరేటర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే ముప్పాళ్లలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ షిఫ్ట్‌ఆపరేటర్, వాచ్‌మెన్‌ను నియమించాల్సి ఉంటుంది. దీంతో అప్పటి కాంట్రాక్టర్ తొండపి గ్రామానికి చెందిన ఓర్సు నరసింహారావును నిబంధనల ప్రకారం నియమించారు. 2014 ఆగస్టులో విధుల్లోకి చేరాడు. తొమ్మిది నెలలు అనంతరం ప్రభుత్వాలు మారటంతో అధికారంలోకి వచ్చిన టీడీపీ పెద్దలు నరసింహారావును తొలగించాలంటూ విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఆ మేర విద్యుత్‌శాఖ అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే నరసింహారావును 2015 మార్చిలో విధులకు రావద్దంటూ ఆదేశాలిచ్చారు. ఆ స్థానంలో నిబంధనలకు విరుద్ధంగా మరో వ్యక్తిని నియమించారు. సిబ్బంది నియమించటానికి విద్యుత్‌శాఖ అధికారులకు ఎటువంటి హక్కులు లేవు. నియామకంలో పెద్ద మొత్తంలో చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి. తనకు జరిగిన అన్యాయంపై నరసింహారావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారణ అనంతరం నరసింహారావు తొలగింపు విరుద్ధమని వెంటనే విధుల్లోకి తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదే విషయంలోను గతంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారికి కోర్టు ధిక్కారణకుగాను రూ. 2వేల జరిమానా కూడా విధించింది.

ప్రీమియం నంబర్ల వేలం

నగరంపాలెం(గుంటూరు): నూతనంగా ప్రారంభించిన ఆన్‌లైన్ సిరిస్‌లోని ఏపీ 07జడ్‌లో మిగిలిపోయిన నంబర్లకు ఆగస్టు 30 వ తేదీన, సెప్టెంబర్ 1వ తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉప రవాణా కమిషనర్ జీసీ రాజరత్నం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 30 వ తేదీన 123, 222, 369, 444, 567, 786, 1111, 1116, 3366, 3456, 4455, నెంబర్లకు సెప్టెంబర్ 1వ తేదీన 3, 5, 6, 7, 111, 234, 306, 405, 789, 818, 909, 1118, 1234, 1314, 1818, 1899, 2277, 2772, 2345, 2727, 2709, 3636, 3663, 3669, 45454, 4567, 4599, 5678, 6336, 6633, 6789, 7227, 8118, 8811, 9009, 9099 నెంబర్లకు వేలం నిర్వహిస్తామన్నారు.

తపాలా శాఖలో ఆధార్ మార్పుచేర్పులు

ప్రారంభించిన జీఎస్టీ గుంటూరు కమిషనర్


గుంటూరు హెడ్ పోస్టాఫీసులో కౌంటర్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ వి.నాగేంద్రరావు

లక్ష్మీపురం(గుంటూరు): ఆధార్‌కార్డులో మార్పులు, చేర్పులను ఇకపై స్థానిక హెడ్‌పోస్టాఫీసులో చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు గుంటూరు నగర కమిషనర్, జీఎస్టీ అడిషనల్ కమిషనర్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ వి.నాగేంద్రరావు అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని హెడ్ పోస్టాఫీసు కార్యాలయంలో శనివారం ఆధార్ కార్డులో మార్పులు, చేర్పుల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు ప్రజల అవసరాలకు తగినట్లు పోస్టల్ శాఖ సేవలు అందించడం అభినందనీయమన్నారు. గుంటూరు, మంగళగిరి హెడ్ పోస్టాఫీసులలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుంటూరు డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఆధార్ కార్డులో తప్పులు సరిచేయించుకోవడం, మొబైల్ నంబర్, ఈ మెయిల్, అడ్రసులను అనుసంధానించుకోవడానికి తమ శాఖలో సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు హెడ్ పోస్టాఫీస్ పోస్టుమాస్టర్ కె.దయానంద్, ఇన్‌స్పెక్టర్లు మల్లేశ్వరరావు, జి. హనీ, రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఏలకు పదోన్నతి కల్పించాలి

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న 700కు పైగా అధ్యాపక పోస్టులకు 40 శాతం స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీవీఎస్ మణి, శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 2013 డిసెంబర్ 13న ప్రభుత్వం విడుదల చేసిన 302 జీవోను పునరుద్ధరిస్తూ తక్షణమే ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందుతున్న సందర్భంలో పదోన్నతులకు ఆటంకాలను తొలగించాలని కోరారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ ఒకటో తేదీన విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌లో ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు.

పద కవితకు నృత్య నీరాజనం



దీపాలతో నృత్యం చేస్తున్న చిన్నారులు (విజయనగరం)

- వేడుకగా అన్నమయ్య పద నృత్య యజ్ఞం
- నాట్య గురువులకు సత్కారం

విజయవాడ కల్చరల్:

అన్నమయ్య సంకీర్తనకు పట్టం, పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలకు నృత్య నీరాజనం. కీర్తన వెంట కీర్తనలు, లయ విన్యాసాలు, చిరుమువ్వల సవ్వడిలో మెగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియం పరవశించిపోయింది. మువ్వగోపాల కల్చరల్ అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో శనివారం నిర్వహించిన అన్నమయ్య స్వరపరచి గానం చేసిన అన్నమయ్య పద నృత్య యజ్ఞం వేడుకగా జరిగింది. 125 కీర్తనలకు 350 మందికి పైగా వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన చిన్నారులు నృత్యాలను ప్రదర్శించారు. రాష్ట్రంలోని 13 జిల్లాలతోపాటు హైదరాబాద్, నిజామాబాద్, బరంపురం నుంచి వచ్చిన కళాకారులు నృత్య యజ్ఞంలో పాల్గొన్నారు. నృత్య యజ్ఞాన్ని అన్నమయ్య వారసులు తాళ్ళపాక సందీప్ కుమార్, శేషాధర రవికుమార్ ప్రారంభించారు, కార్యక్రమాలను మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు ఎన్.అరుణ కల్యాణి, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాదరావు, కార్యదర్శి మధుకిరణ్ నిర్వహించారు. పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందించారు.

పదకవితకు ఆద్యుడు అన్నమయ్య

పద కవితకు ఆద్యుడు తాళ్ళపాక అన్నమాచార్యులని సిద్ధేంద్రయోగి కళాపీఠం(కూచిపూడి) ప్రిన్సిపల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి వివరించారు. కూచిపూడి నాట్యానికి అన్నమయ్య సంకీర్తనలకు దైవదత్తమైన అనుబంధం వుందన్నారు. నృత్యాలకు అనుకూలంగా అన్నమయ్య కీర్తనలుంటాయని వివరించారు. కార్యక్రమానికి విద్యావేత్త నాదెండ్ల పావన మురళీకృష్ణ అధ్యక్షత వహించారు.న్యాయవాది విద్యావేత్త కొల్లు నాగేశ్వరరావు, శర్మలతోపాటు న్యాయవాది యాబలూరి లోకనాథ శర్మ తదితరులు పాల్గొన్నారు.



మయూరి నృత్యాలయం(విజయనగరం) విద్యార్థినుల శ్రీనివాస కళ్యాణం నృత్యరూపకం

జీవన సాఫల్య పురస్కారాలు

నిరంతరాయంగా కూచిపూడి నాట్యవైభవాన్ని చాటిన నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, వేదాంతం రాధేశ్యాం, వేదాంతం పార్థసారధి, వేదాంతం పాండురంగ శర్మకు జీవిత సాఫల్య పురస్కారాలను అందించారు.అన్నమయ్య ప్రత్యేక పురస్కారాన్ని అన్నమయ్య వారసులు తాళ్ళపాక శేషాధర రవికుమారాచార్యులకు, కూచిపూడి నాట్యకిరణం పురస్కారాన్ని వేదాంతం సత్య శ్రీనివాస వాగ్దేవీ ప్రసాద్‌కు అందించారు. వీటితోపాటు కళాకారులకు కళాపురస్కారాలు, కళాపోషకులకు అన్నమయ్య విశిష్ట పురస్కరాలు అందించారు.



నాట్యాచార్యులను సత్కరించిన నిర్వాహకులు



కుండలపై నృత్యం చేస్తున్న ఎట్కిన్‌సన్ స్కూల్ (విజయవాడ) విద్యార్థినులు

దుర్గమ్మ సేవలో గవర్నర్ నరసింహన్



గవర్నర్ నరసింహన్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ట్రస్టు బోర్డు సభ్యులు

ఇంద్రకీలాద్రి(విజయవాడ) : తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ శనివారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన గవర్నర్ నరసింహన్‌కు ఆలయ ఏఈవోలు అచ్యుతరామయ్య, ప్రసాద్, తిరుమలరావు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు శంకర్‌బాబు, ధర్మారావు, సూర్యలత, పద్మశేఖరరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

శివగిరిని సందర్శించిన సౌత్ కొరియా కార్టూనిస్ట్ జియంగ్ జాసీ



శివగిరిపై పూజలు చేస్తున్న సౌత్ కొరియాకు చెందిన జియంగ్ జాసీ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక శివగిరిపై ఉన్న 32 అడుగుల పంచముఖ శివలింగాన్ని శుక్రవారం ఉదయం సౌత్ కొరియాకు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ జియంగ్ జాసీ సందర్శించారు. వినాయక చవితి సందర్భంగా మహాశివలింగానికి, అష్టదశశక్తి పీఠాలకు ఆమె కుంకుమార్చన చేశారు. శివగిరి క్షేత్ర వ్యవస్థాపకులు మల్లికార్జున శర్మ ఆమెకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఇండియాలోని ఆధ్యాత్మిక ప్రదేశాల సందర్శనలో భాగంగా ఆమె శివగిరికి విచ్చేశారని తెలియజేశారు. శివగిరిని సందర్శించడం తనకు చాలా సంతోషంగా ఉందని త్వరలో కుటుంబ సభ్యులతో కూడా కలిసి శివగిరి సందర్శిస్తానని తెలిపారు.

జీవో 64 రద్దు చేసేంతవరకు ఉద్యమం

- ఏజీ విద్యార్థులకు రైతు నాయకుల సంఘీభావం
- ఫలించని యూనివర్సిటీ యంత్రాంగం చర్చలు

బాపట్ల టౌన్ : జీవో 64ను రద్దు చేసేంత వరకు ఉద్యమాలు నిలుపుదల చేసేది లేదని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న విద్యార్థులను శనివారం యూనివర్సిటీ ఏజీ డీన్, స్టూడెంట్స్ ఎఫైర్స్‌డీన్, ఏజీ ఇంజినీరింగ్ డీన్‌లు కలిసి వారితో చర్చలు జరిపారు. తమకుగుర్తింపు లేకుండా చేస్తున్న జీవోను తక్షణమే రద్దు చేయాలని, లేని పక్షంలో తాము చదివే చదువులకు విలువ ఉండదని ముక్త కంఠంతో చెప్పారు.



దీక్షలో ఉన్న ఏజీ విద్యార్థులకు సంఘీభావం తెలియజేస్తున్న రైతు నాయకులు

విద్యార్థులకు రైతుసంఘం నాయకుల సంఘీభావం

తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ గత 25 రోజులుగా వ్యవసాయ కళాశాల ముందు ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులకు శనివారం రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు గురవయ్య, జిల్లా కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ కలిసి తమ సంఘీభావం తెలియజేశారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా చాగంటి



చాగంటి శ్రీనివాసరావు

చిలకలూరిపేటరూరల్ : ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడికి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించినట్లు విద్యాశాఖ అధికారి కె.శ్రీలక్ష్మి చెప్పారు. విద్యావనరుల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. మండలంలోని వేలూరు పంచా యతీ పరిధిలోని తిమ్మరాజుపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చాగంటి శ్రీనివాసరావు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్టు ఉత్తర్వులు అందాయన్నారు. సెప్టెంబర్ ఐదో తేదీన న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా శ్రీనివాసరావు ఈ అవార్డును స్వీకరించనున్నట్టు చెప్పారు. ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమానుకు చెందిన చాగంటి 1996లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారని, అనంతరం తెనాలి మండలం కంచర్ల, చిలకలూరిపేట మండలం మురికిపూడి, మానుకొండవారిపాలెం గ్రామాల్లో విధులు నిర్వహించారన్నారు. 2012లో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై 2013 గణతంత్ర వేడుకల్లో నాటి కలెక్టర్ సురేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారన్నారు. 2016లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందించారన్నారు.

మదర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డుల ప్రదానోత్సవం



వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన ప్రముఖులకు అవార్డులు అందజేస్తున్న నిర్వాహకులు

గాంధీనగర్(విజయవాడ) : మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డ్స్–2017 ప్రదానోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్, ఫిలంత్రోఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగింది. తొలుత మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వివిధ రంగాల్లో విశేష కృషిచేస్తున్న వారికి నేషనల్ ఫెలోషిప్ అవార్డు ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న వారిలో డా. తుర్లపాటి పట్టాభిరాం (స్కోర్‌మోర్ ఫౌండేషన్), కె.సుబ్రహ్మణ్యవరప్రసాద్ (రంగస్థలనటులు), చొప్పల విజయకుమారి (సర్పంచ్), డాక్టర్ పి.కృష్ణంరాజు (నాడీ వైద్యం), డాక్టర్ ఎం.సత్యనారాయణ (హెల్త్‌కేర్ ఫౌండేషన్), జి.కె.బాబు (చారిటబుల్ ట్రస్ట్), కొండా పల్లవి (బహుముఖ ప్రజ్ఞాశీలి), ఎం.సత్యనారాయణ (సామాజిక వేత్త), ఎ.నరేంద్రకుమార్ (ఆదరణాలయం), వై.విజయసాయికుమార్ (సాయి ఆర్గనైజేషన్), మహమ్మద్ ఖాసిం (సామాజికవేత్త), ఎం.నాగకళ్యాణి (సామాజికవేత్త) ఉన్నారు. వీరికి ఫిలంత్రోఫిక్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ ఎ.రాజా, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు, సీనియర్ జర్నలిస్ట్ గంటా విజయకుమార్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏపీ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్ సీఈవో డాక్టర్ డి. విజయ్‌భాస్కర్, పిళ్లా ప్రసాద్, మేదర సురేష్‌కుమార్, ప్రెస్‌క్లబ్ సంయుక్త కార్యదర్శి కొండా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గణనాథా నమోస్తుతే..


తెనాలి మహాగణపతి ఆలయంలో గణేష్ విగ్రహం వద్ద పూజలు

వినాయక చవితి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్ర,శనివారాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాలు, కూడళ్లు, వీధుల్లో వివిధ రూపాల్లో తొలిపూజను అందుకునే గణనాథుడి ప్రతిమలు ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. తమను చల్లంగా చూడాలని ప్రార్థించారు.

- సాక్షి నెట్‌వర్క్



తెనాలి బాలాజీరావుపేటలో హిందూవులు, ముస్లింలు కలిసి ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం, అమరావతిలో కరెన్సీతో అలంకరణ



రేపల్లె పాతటౌన్ ఆరో వార్డులో ధన గణనాథుడు, కర్లపాలెంలో ఆర్య వైశ్య కల్యాణ మండపంలో పీచు తీయని కొబ్బరి బొండాలతో గణపతి విగ్రహం

అధికార పార్టీ కక్ష సాధింపు

- పండుగ పూట గోవిందాపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేత
- తాగునీరు కూడా అందకుండా చేసిన వైనం
- విమర్శలు గుప్పిస్తున్న స్థానికులు


మహేష్‌రెడ్డికి సమస్య తెలియజేస్తున్న గ్రామస్తులు

గోవిందాపురం (మాచవరం) : మండలంలోని గోవిందాపురంలో వైఎస్సార్ సీపీ సానుభూతిపరులపై టీడీపీ నేతలు అధికారులతో కలిసి కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వినాయక చవితి పండుగ రోజు మంచినీటి సరఫరా, విద్యుత్‌ను నిలిపి వేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పులించితల ముంపు గ్రామంలో గతేడాది ఒన్ టైం సెటిల్‌మెంట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ప్రభుత్వం పరిహారం అందించింది. మరికొంత మందికి పరిహారం అందాల్సి ఉంది. దీంతో టీడీపీ వర్గానికి చెందిన వారు గ్రామ శివారు నందు మెట్ట మీద గృహాలను ఏర్పాటు చేసుకోగా, వైఎస్సార్ సీపీ సానుభూతిపరులు మోర్జంపాడులో గృహాలను నిర్మించుకుంటున్నారు. వీరిలో కొంత మంది నిర్మాణాలు పూర్తి చేసుకొని గ్రామాన్ని విడిచి వెళ్లగా, నిర్మాణం పూర్తి కానివారు, పరిహారం అందని వారు సుమారు 50 కుటుంబాలు ఇక్కడే నివాసం ఉంటున్నాయి. టీడీపీ వర్గానికి చెందిన వారంతా గ్రామం విడిచి వెళ్లారు. ఇప్పటి వరకు కల్పించిన మౌలిక సదుపాయాలు వైఎస్సార్ సీపీ సానుభూతిపరులకు దక్కకుండా ఉండేందుకు నాలుగు రోజుల క్రితం సంబంధిత శాఖాధికారులకు తెలియకుండా మంచినీటి మోటార్లు, పైపులు, ప్యానల్ బోర్డులు ఎత్తుకెళ్లారు. మరుసటి రోజు విద్యుత్ నిలిపి వేయడంతో సమాచారం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించి, గ్రామాన్ని ఎప్పుడు ఖాళీ చేయాలో తెలియజేసిన తర్వాత, గ్రామస్తులకు కల్పిస్తున్న సదుపాయాలను నిలిపి వేయాలని, అందుకు పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని ఆయా శాఖాధికారులకు తెలిపారు. తమ పంతం నెగ్గించుకునేందుకు కొందరు టీడీపీ నేతలు ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి విద్యుత్‌ను నిలిపి వేయించారు. దీంతో మూడు రోజులుగా అంధకారంలోనే గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. ఇదే మండలంలోని ముంపు గ్రామాలైన వెల్లంపల్లి , రేగులగడ్డ గ్రామాల్లో ఇలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం. దీనిపై విద్యుత్ ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సరఫరా నిలిపివేసినట్లు చెప్పారు.

సమాచారం ఇవ్వలేదు



అధికారులు సదుపాయాలు నిలిపి వేస్తున్నట్లు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మంచినీటి పైపులు, మోటార్లు గ్రామ పంచాయతీకి సంబంధించినవి. నాకు తెలియకుండా ఎత్తుకెళ్లడం సరైంది కాదు. ఇది కేవలం కక్ష సాధింపు చర్యే. -మూలగుండ్ల వెంకటనర్సమ్మ, సర్పంచ్

విద్యుత్ లేకుండా ఎలా ఉండాలి



మేము మోర్జంపాడులో ఇళ్లు నిర్మించుకుంటున్నాం. గోవిందాపురం మెట్ట మీద టీడీపీ వారికి ఆగమేఘాల మీద విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. కానీ మాకు ఇంత వరకు కనెక్షన్లు ఇవ్వలేదు. అక్కడా కరెంట్ లేక, ఇక్కడ లేక ఎలా ఉండాలి.– వెంకటరెడ్డి, స్థానికుడు

సాక్షి మైత్రి మహిళ శిక్షణ తరగతులు

పాతగుంటూరు : సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో మెహందీ, నెయిల్ ఆర్ట్ కోర్సులో శిక్షణ తరగతులు ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 5 వరకు నిర్వహించనున్నారు. కోన్ ప్రిపరేషన్, బేసిక్ స్ట్రోక్స్, చిల్డ్రన్ స్పెషల్ డిజైన్స్, అరబిక్ డిజైన్స్, బెంగాల్ డిజైన్స్, ఇండియన్ డిజైన్స్, పార్టీ మెహందీ(టటూస్ స్టైల్ విత్ గ్లిట్టర్స్), బేసిక్ నెయిల్ ఆర్ట్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు పేరు నమోదు చేయించుకోవాలి. ఫీజు రూ.600 చెల్లించాల్సి ఉంది. వివరాలకు షీ షైన్ హెర్బల్ బ్యూటీ పార్లర్, గాయత్రి బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్, ఆపోజిట్ విజేత సూపర్ మార్కెట్, బృందావన్ గార్డెన్స్, గుంటూరులో కానీ, సెల్ : 96663 72301 నంబరులో సంప్రదించగలరు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేస్తారు. శిక్షణకు వచ్చే వారు మెహందీ కోన్స్, సిజర్స్, సెల్లో టేప్, పాలిథిన్ కవర్స్, లాంగ్ ప్లెయిన్ నోట్ బుక్, పెన్సిల్ తమ వెంట తెచ్చుకోవాల్సి ఉంది.




తాము తయారుచేసిన విగ్రహాల వద్ద కాటూరి రవిచంద్ర, వెంకటేశ్వరరావు

ఎందరో మహానుభావులు

భగత్‌సింగ్, చత్రపతి శివాజీ, ఝాన్సీరాణి, టిప్పు సుల్తాన్ నుంచి రాజా వడయార్, పింగళి వెంకయ్య వరకు, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్, వల్లభబాయ్ పటేల్ వరకూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి సుబ్రహ్మణ్య భారతి, ఎంజీఆర్, ఎన్టీఆర్ వరకూ మొత్తం 34 మంది భారత ప్రముఖుల విగ్రహాలను ఒకచోట చూసే అవకాశం నిజంగా అద్భుతం కదూ! స్థానిక సూర్య శిల్పశాల యువ శిల్పకారుడు కాటూరి రవిచంద్ర కారణంగా ఇది సాధ్యమైంది. స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి రోడ్డులోని వీరి శిల్పశాల పక్కనే కొలువుదీర్చిన ఈ విగ్రహాలను స్థానికులు చూసి ఆశ్చర్యపోతున్నారు. బెంగళూరు రాజరాజేశ్వరినగర్‌లోని జేపీ పార్కులో ప్రతిష్టించేందుకు సిద్ధంచేసిన విగ్రహాలివి. అక్కడి ఎమ్మెల్యే మునిరత్నం నిర్ణయించి, సూర్య శిల్పశాలకు ఆర్డరిచ్చి తయారుచేయించారు. ఈ ఫైబర్ విగ్రహాలను శనివారం బెంగళూరు తరలించారు. దీనికిముందు ఆయా విగ్రహాలను ఇలా ప్రదర్శించారు. ఈ అవకాశం తెలుగు రాష్ట్రానికి చెందిన తమకు లభించటం ఆనందంగా ఉందని రవిచంద్ర, శిల్పశాల వ్యవస్థాపకుడు కాటూరి వెంకటేశ్వరరావు చెప్పారు.

– తెనాలి



Trend

సమయం ఎవరికైనా విలువైనదే. కొన్ని సందర్భాల్లో దాన్ని ఎలా కొనసాగించాలి. ఖాళీ సమయాల్లో ఏం చేయాలి?.. అని ఆలోచించినప్పుడు ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ప్రస్తుతం నగరంలో పిల్లల దగ్గర నుంచి యువతరం, మహిళలు ఇలా చాలామంది స్పిన్నర్స్‌తో గడుపుతూ ఆ లోటును భర్తీ చేసుకుంటున్నారు. ఒకవైపు ఆటవిడుపు గానూ, మరోవైపు సరదాగానూ ఉండే ఈ పరికరం ఖరీదు కూడా తక్కువే కావడంతో ఇప్పుడు అందరికీ ఇదో ట్రెండ్. రూ.30 నుంచి రూ.1,000 వరకూ ఇవి అందుబాటులో ఉన్నాయి.

– గుంటూరు వెస్ట్

సమయాన్ని స్పిన్ చేద్దాం



స్పిన్నర్స్ అంటే..

ఇంతకీ స్పినర్స్ అంటే బొటన వేలి మధ్య వేలు (మిడిల్ ఫింగర్) మధ్యన పెట్టుకుని గిర్రున తిప్పితే చాలా సమయం వరకూ అది ఆగకుండా తిరుగుతుంది. చిన్న బేరింగ్ సహాయంతో ఇది తిరుగుతుంది. ఆడే వారికే కాదు చూసే వారికీ సరదాగా అనిపించడం దీని ప్రత్యేకత. ప్రయాణ సమయాల్లో, తీరిక వేళల్లో వీటిని ఎక్కువ ఉపయోగిస్తున్నారు.

అందుబాటులో

అనేక రకాలు

స్పిన్నర్స్‌లో వివిధ రకాలు ఉన్నాయి. మూడు చక్రాలు, నాలుగు చక్రాల స్పిన్నర్స్ మార్కెట్‌లో లభిస్తున్నాయి. ప్లాస్టిక్ దగ్గర నుంచి ఇత్తడి, స్టీలు, బ్రాంజ్ ఇలా అనేక రకాల మెటీరియల్స్‌లో లభిస్తున్నాయి.

రాత్రివేళ లైట్లు వెలిగేవి కూడా ఉన్నాయి. పిల్లల కోసం స్పైడర్ మ్యాన్, బొమ్మల రూపాల్లోనూ అందుబాటులోకి తెస్తున్నారు. రకరకాల ఆకారాల్లో లభించడంతో అందరు కొంటున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

ఉపయోగాలు

స్పినర్స్‌తో కొన్ని ఉపయోగాలు ఉన్నాయంటున్నారు. దీంతో కొంతసేపు ఆడుకుంటే మానసిక ఒత్తిడి తగ్గిపోతుందంటున్నారు. సిగిరెట్ తాగేవారు కూడా చేతివేళ్లల్లో సిగిరెట్ బదులు స్పిన్నర్స్ పెట్టుకుని తిప్పుతుంటే కొంత సమయాన్ని తేలిగ్గా దాటేయొచ్చు. దీంతో కొంత ఏకాగ్రత, చేతివేళ్లకు కొంత వ్యాయామం కూడా లభిస్తుంది. అదే పనిగా సెల్‌ఫోన్ వాడేవారు దీనిని ఉపయోగిస్తే బాగుంటుందని, ఫోన్ వాడకం కొంతవరకు తగ్గించవచ్చని చెబుతున్నారు. వీటితో నష్టం కూడా లేకపోలేదు. ఎక్కువగా స్పిన్ చేయడం వల్ల ముఖానికి తగిలి గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి.



సమయం ఇట్టే గడిచిపోతుంది

స్పిన్నర్‌తో కాలక్షేపం చేయడం వల్ల పెద్దగా బోర్ అనిపించడం లేదు. యువత అధికంగా వీటిని కొంటున్నారు. పిల్లలకు కూడా ఇది మంచి ఆటవస్తువు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందం పొందుతారు. ఇతర దేశాలకు చెందిన స్పిన్నర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

– శ్రీనివాసరెడ్డి, గుంటూరు



బన్నీ చేతిలో స్పిన్నర్

డీజే-దువ్వాడ జగన్నాథమ్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో బన్నీ చేతిలో ఈ స్పిన్నర్ కనిపించింది. అదే కాదు చాలా వేడుకల్లో ఆయన స్పిన్నర్‌తో ఆడుకుంటూ కనిపించారు. అప్పడప్పుడు షూటింగ్ సమయాల్లోనూ ఆయన దీనిని వినియోగిస్తున్నారు. మహేశ్‌బాబు కుమారుడు గౌతమ్ కూడా స్పిన్నర్‌తో ఆడుకుంటున్న దృశ్యాలు యూట్యూబ్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో ఈ వస్తువుపై యూత్ ఎక్కువ ఆసక్తి పెంచుకుంటోంది.



జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన భారీ గణనాథుడి విగ్రహాన్ని చూసేందుకు తరలివచ్చిన భక్తులు



గణనాథం.. నమామ్యహం

డూండీ గణేష్ సేవాసమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో మట్టితో నిర్మించిన 72 అడుగుల గణనాథుడికి శుక్రవారం పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకే వేదమంత్రాల మధ్య పండితులు వాస్తుపూజ జరిపారు. నవగ్రహాలను ఆవాహన చేస్తూ అగ్నిప్రతిష్ట చేశారు. ఉదయం భక్తుల సంఖ్య తక్కువగానే కనిపించినా.. సాయంత్రం భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం నాటి కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శనివారం పూజా కార్యక్రమాలు ఉదయం 8 గంటలకే ప్రారంభమయ్యాయి. రుషి పంచమి సందర్భంగా పరాశరం పట్టాభిరామాచార్యులు పర్యవేక్షణలో మహాశని దోష నివారణ యజ్ఞం నిర్వహించారు. ఉభయదాతలకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గడ్డం రవి, వ్యవస్థాపకుడు పారేపల్లి రాకేష్‌తోపాటు సమితి సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాగా, సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో వినాయక చవితి పూజలు జరిగాయి.

– విజయవాడ కల్చరల్



ప్రేమను వదులుకోలేక..

రహీంకు విజయవాడ ఆటోనగర్‌లో వల్కనైజింగ్ షాపు ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొద్దినెలల క్రితం పావురాల పెంపకం ఆపేశాడు. వాటి పోషణ బరువై మిన్నకుండిపోయాడు. కానీ, పావురాల జ్ఞాపకాలు మరవలేక నిత్యం కలత చెందేవాడు. వారం గడవక ముందే మళ్లీ వాటిని తెచ్చి పెంచడం ప్రారంభించాడు. ఎప్పటికీ అవే తన జీవితం అంటున్నాడు.

అ..దృష్టం.. అంటే మనం చూడలేనిదని అర్థం. లక్ అనేది ఎదురుగా కనిపించదు గానీ, అది ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. కానూరులోని సనత్‌నగర్‌కు చెందిన రహీం అదృష్టాన్ని మాత్రం మొదట్లో అంతా అరిష్టమన్నారు. పావురాల పెంపకం మంచిదికాదని చెప్పారు. కానీ, ఇప్పుడు ఆయన పావురాల స్పెషలిస్టు. ఒకటి కాదు.. రెండు కాదు.. 100కుపైగా 50జాతుల పావురాలు అదృష్టాన్ని తెచ్చి ఆయన ఒళ్లో వాల్చాయి.

- శాంతి కపోతాలు ఆయన ప్రియనేస్తాలు..
- 50 జాతుల పావురాలు వందకు పైగా పెంపకం
- కన్నబిడ్డల్లా సాకుతున్న పెనమలూరుకు చెందిన రహీం

ప్రేమ పావురం









పెనమలూరు : సాధారణంగా మనిషి చప్పుడు వినపడగానే పావురాలు రివ్వున ఎగిరిపోతాయి. కానూరు సనత్‌నగర్ పెద్ద మసీదు రోడ్డులో ఉంటున్న షేక్ అబ్దుల్ రహీం (35) వస్తే మాత్రం ఒళ్లో వచ్చి వాలతాయి. ఇల్లు చిన్నదే అయినా ఆయన కుటుంబం మాత్రం పెద్దదే. భార్య షాహీనా, పిల్లలు అమానుల్లా, షాఫియా, షాజియాతో పాటు వందకుపైగా పావురాలు ఉంటున్నాయి. ఇంటిపైన పావురాలకు ప్రత్యేకంగా షెడ్డువేసి వాటికి గూడు ఏర్పాటుచేశారు. రహీం తన ఐదో ఏట నుంచే పావురాలను చూసి వాటిపై ప్రేమ పెంచుకున్నాడు. తాత అమానుల్లా అతనిని ప్రోత్సహించాడు. ఆ తరువాత తండ్రి అబ్దుల్‌సలాం కూడా రహీంకు సహకరించడంతో 30 ఏళ్లుగా వాటిని పెంచుతున్నాడు. ఆ తరువాత విజయవాడలోని శేషసాయి కల్యాణమండపంలో 2004లో జరిగిన ఎగ్జిబిషన్ ఆయన జీవితాన్నే మార్చేసింది. లబ్బీపేటకు చెందిన అక్రమ్ దేశవిదేశాలకు చెందిన పావురాల ఎగ్జిబిషన్ పెట్టగా, వాటిని చూసేందుకు వెళ్లాడు. పావురాలపై రహీం ఆసక్తిని గమనించిన అక్రమ్ విలువైన రెండు పక్షి రకాలను ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఇక అప్పటి నుంచి పావురాలను పెంచాలన్న ఆసక్తి రహీంలో మరింత పెరిగింది. ప్రస్తుతం వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా రకరకాల పావురాలను బుక్ చేసుకుని తెచ్చి పెంచుతున్నారు.

అందరి సహకారంతో..

అందరి సహకారంతో పావురాలు పెంచుతున్నాను. స్థానికంగా ఉన్న వైద్యులు కూడా మందులు ఉచితంగా ఇస్తున్నారు. నాకు ఓపిక ఉన్నంత కాలం పావురాలు పెంచుతూనే ఉంటా. ఇప్పుడిప్పుడే శుభ కార్యాలకు పావురాలను తీసుకువెళ్తున్నాను. ఆర్థిక ఇబ్బంది కొంత తగ్గింది.

– రహీం



పావురాలకు కేరాఫ్..

రహీం వద్ద 50 రకాలు పావురాలు ఉన్నాయి. వాటిలో హనాపొటర్, రివర్సింగ్, నార్విచ్, మ్యాక్ పొటర్లు ఉన్నాయి. అలాగే, షీల్డుపొటర్, పెన్సిల్ పొటర్, లిల్లీ పొటర్, అమెరికన్ ఫాల్టీల్, ఇండియన్ ఫాల్టీల్, షీల్డ్ ఫాల్టీల్, ఫ్రిల్‌వ్యాక్, జాకోవిల్, జర్మన్‌నన్.. ఇలా ప్రపంచ దేశాలకు చెందిన అనేక రకాల పావురాలను ఆయన పెంచుతున్నాడు. నెమలిలా పురివిప్పడం, గొంతు కింద బెలూన్ రావడం, జుట్టు ఉంగరాల్లా ఉండటం, చిలకముక్కు పావురాలు, కోడిరూపంలో ఉండే పావురాలు ఇలా అనేక రకాలు రహీం వద్ద ఉన్నాయి.

కొత్త తరహా వ్యాపారం..

పావురాల పెంపకం ఆర్థిక భారం కావడంతో రహీం కొత్తతరహా వ్యాపారానికి శ్రీకారం చుట్టాడు. తాను పెంచుకుంటున్న పావురాళ్లను శుభకార్యాలకు తీసుకెళ్లి వాటితో ప్రదర్శన ఇప్పిస్తున్నాడు. స్టేజిపై ఉంచి వాటి అందాలను చూపిస్తున్నాడు. ఇలా వచ్చిన సొమ్ముతో ఆర్థికంగా వెసులుబాటు కలగడంతోపాటు పావురాళ్లకు మేత, వ్యాధులు రాకుండా మందులు ఏర్పాటు చేస్తున్నాడు. రహీం వద్ద ఉన్న పావురాళ్లు జత రూ.15వేలు పలుకుతున్నా.. వాటిని విక్రయించే ప్రసక్తే లేదని చెబుతున్నాడు.

